# రాయల్ పోస్ట్

సామాజిక, రాజకీయ తెలుగు దిన పత్రిక



rculated to Hyderabad, Ranga Reddy, Yadadri Bhuvanagiri, Medchal, Warangal, Suryapet, Manchirial, Nalgonda, Nizambad, Jangaon

ప్రచురణ : హైదరాబాద్ | సోమవారం,ఆగస్టు11,2025 | సంపుటి : 15 | సంచిక : 86 | పేజీలు : 8 | వెల : 2 రూ


### రైతుల ఖాతాల్లో రూ.514 కోట్ల

# సన్న వడ్ల బోనస్

## బకాయిల చెల్లింపుతో రైతులకు ఆర్థిక ఉపశమనం

- వరి బోనస్ బకాయిలను విడుదల చేసిన తెలంగాణ ప్రభుత్వం
- పెండింగ్‌లో ఉన్న రూ.514.36 కోట్ల బోనస్ నిధులు విడుదల
- ఇప్పటి వరకు రూ.1,939.58 కోట్ల బోనస్ నిధులు చెల్లింపు
- 2.17 లక్షల రైతులకు ప్రయోజనం
- వరి రైతులకు సన్న వడ్లకు క్వింటాల్‌కు రూ.500 చొప్పున బోనస్



**హైదరాబాద్,ఫిబ్రవరి16**
రైతులకు తెలంగాణ ప్రభుత్వం శుభవార్తను అందించింది. వరి బోనస్ బకాయి నిధులను విడుదల చేసింది. పెండింగ్‌లో ఉన్న రూ.514.36 కోట్ల బోనస్ నిధులను విడుదల చేసింది. దీంతో 2.17 లక్షల రైతులకు ప్రయోజనం చేకూరనుంది. వరి రైతులకు సన్న వడ్లకు క్వింటాల్‌కు రూ.500 చొప్పున బోనస్ ఇస్తామని ప్రభుత్వం ప్రకటించింది. ఈ బోనస్ ద్వారా 2025-26లో ఖరీఫ్ సీజన్‌లో సాగు చేసిన రెండు లక్షల మందికి పైగా రైతులకు ప్రయోజనం కలగనుంది. వ్యవసాయాన్ని మరింత లాభసాటిగా మార్చడం, సాగును ప్రోత్సహించడానికి ప్రభుత్వం వరి క్వింటాల్‌పై రూ.500 బోనస్ ఇస్తున్న విషయం తెలిసిందే. కనీస మద్దతు ధరకు ఈ రూ.500 అదనం. బకాయిల చెల్లింపుతో రైతులకు ఆర్థిక ఉపశమనం లభిస్తుందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు.

### కరీంనగర్ నుంచే

# కాంగ్రెస్ పతనం

- 6 గ్యారంటీలను అమలు చేసేదాకా వదలం
- సీఎం మొదలుపెట్టిన ఆటకు ముగింపునిస్తా
- కరీంనగర్ కార్పొరేషన్‌కు రాష్ట్ర ప్రభుత్వం నిధులివ్వాల్సిందే
- కేంద్రమంత్రి బండి సంజయ్



**కరీంనగర్, ఫిబ్రవరి 16**
కరీంనగర్ నుంచే కాంగ్రెస్ పత నం మొదలైందని, 6 గ్యారంటీలను అమ లు చేసేదాకా వదలబోమని కేంద్రమంత్రి బండి సంజయ్ హెచ్చరించారు. సోమవారం కరీంనగర్‌లో మున్సిపల్ కార్పొరేష న్ మేయర్, డిప్యూటీ మేయర్ ఎన్నిక అనంతరం మేయర్ కొలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ సునీల్ రావు, బీజేపీ కార్పొరేటర్లతో కలిసి బండి సంజయ్ మీడియాతో మాట్లాడారు.కరీంనగర్ కార్పొరే షన్‌లో బీజేపీ గెలిచినా రాష్ట్ర ప్రభుత్వం నిధులివ్వాల్సిందేనని అన్నారు. కార్పొరేషన్‌లో బీజేపీ విజయం సాధించిందని.. ని ధుల మంజూరు విషయంలో రాష్ట్ర ప్రభు త్వం నిర్లక్ష్యం చేస్తే సహించేది లేదని ఆయ న హెచ్చరించారు. కేంద్రం నుంచి తాను నిధులు తెచ్చి అభివృద్ధి చేస్తానని చెప్పారు. 'సీఎం రేవంత్‌రెడ్డి గారు.. మెజారిటీ సీట్లను సాధించిన బీజేపీకి మేయర్, డిప్యూటీ మేయర్ పదవి దక్కకుండా మంత్రులు, బీఆర్ఎస్, ఎంఐఎంతో కలిసి మీరు చేయ ని కుట్రలు లేవు.



### చైనా సరిహద్దు ప్రాంతంలో కేంద్రమంత్రి

# పర్యటన

- నరవణే పుస్తకం నేపథ్యంలో చైనా సరిహద్దుల్లో పర్యటన
- దేశ భద్రత విషయంలో రాజకీయం సరికాదని రాహుల్ గాంధీకి హితవు
- ప్రచురితం కాని పుస్తకం గురించి చెప్పడానికేముండదని వ్యాఖ్య

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి16,**
ఆర్మీ మాజీ చీఫ్ నరవణే పుస్తకం వివాదం వేళ, కేంద్రమంత్రి కిరణ్ రిజిజు చైనా సరిహద్దుల్లో పర్యటించారు. ప్రచురితం కాని నరవణే పుస్తకాన్ని ప్రదర్శిస్తూ రాహుల్ గాంధీ కేంద్ర ప్రభుత్వంపై ఆరోపణలు చేస్తున్న విషయం తెలిసిందే. ఇలాంటి తరుణంలో చైనా సరిహద్దుకు దగ్గరలోని తన నియోజకవర్గం అరుణాచల్ వెస్ట్‌లో కేంద్రమంత్రి పర్యటించారు.ఈ సందర్భంగా కిరణ్ రిజిజు మాట్లాడుతూ, పార్లమెంటు సజావుగా సాగడంపై రాహుల్ గాంధీకి ఆసక్తి లేదని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీకి మంచి రోజులు వస్తాయని కొన్ని ఎన్జీవోలు ఆయనకు చెప్పాయని, అందుకే పదేపదే సభను అడ్డుకుంటున్నారని ఎద్దేవా చేశారు.

### ఉండవల్లిలో అరటితోటను

# సందర్శించిన బిల్ గేట్స్..

- ఏపీ వ్యవసాయంలో టెక్నాలజీని చూసి ఆశ్చర్యం
- సీఎం చంద్రబాబుతో కలిసి బిల్ గేట్స్ క్షేత్రస్థాయిలో పర్యటన
- వ్యవసాయంలో డ్రోన్ల వినియోగం పరిశీలన
- టెక్నాలజీ వాడుతున్న రైతులను అభినందించిన సీఎం
- ఏఐతో రైతులకు సలహాలు అందిస్తున్నామని వెల్లడి



**అమరావతి,ఫిబ్రవరి16,**
మైక్రోసాఫ్ట్ సహ వ్యవస్థాపకుడు, ప్రపంచ ప్రఖ్యాత వ్యాపారవేత్త బిల్ గేట్స్ సోమవారం ఆంధ్రప్రదేశ్‌లో పర్యటించారు. ముఖ్యమంత్రి చంద్రబాబుతో కలిసి ఆయన ఉండవల్లిలోని అరటి తోటను సందర్శించారు. ఈ సందర్భంగా వ్యవసాయ రంగంలో ఏపీ ప్రభుత్వం వినియోగిస్తున్న ఆధునిక టెక్నాలజీని, దాని పనితీరును సీఎం చంద్రబాబు ఆయనకు వివరించారు. ఉండవల్లికి విచ్చేసిన బిల్ గేట్స్‌కు సంప్రదాయబద్ధంగా స్వాగతం పలికారు.



### సూడాన్‌లో పారామిలిటరీ దళాల

# అరాచకం

- సుడాన్‌లోని దార్ఫుర్‌లో పారామిలిటరీ దళాల మారణకాండ

**ఇంటర్నెట్ డెస్క్,ఫిబ్రవరి16**
సూడాన్‌లో పారామిలిటరీ దళాలు సృష్టించిన మారణకాండపై ఐక్యరాజ్యసమితి (ఐరాస) సంచలన నివేదికను విడుదల చేసింది. గతేడాది అక్టోబర్ చివరిలో దార్ఫుర్ ప్రాంతంలో కేవలం మూడు రోజుల్లోనే రాపిడ్ సపోర్ట్ ఫోర్సెస్ (ఆర్ఎస్ఎఫ్) దళాలు 6,000 మందికి పైగా పౌరులను అత్యంత క్రూరంగా హతమార్చినట్లు తెలిపింది.

### కల్వకుంట్ల కుటుంబాన్ని

# కాపాడుతున్న రేవంత్

- మేయర్, డిప్యూటీ మేయర్ టర్మ్ పూర్తయ్యేలోపు బీజేపీ పీఠం ఎక్కుతుంది
- నిజామాబాద్ లో కాంగ్రెస్, బీఆర్ఎస్, ఎంఐఎం పొత్తు పెట్టుకున్నాయన్న అర్వింద్
- మూడు పార్టీలు కలిసి బీజేపీని ఓడించాయని వ్యాఖ్య



**హైదరాబాద్,ఫిబ్రవరి16,**
నిజామాబాద్ కార్పొరేషన్‌లో కాంగ్రెస్, బీఆర్ఎస్, ఎంఐఎం పార్టీలు అనైతిక పొత్తు పెట్టుకున్నాయని బీజేపీ ఎంపీ ధర్మపురి అర్వింద్ తీవ్ర విమర్శలు గుప్పించారు. ఈ మూడు పార్టీలు కలిసి బీజేపీని ఓడించి కార్పొరేషన్ ను కైవసం చేసుకున్నాయని మండిపడ్డారు. స్వల్ప మెజార్టీతో తాము మేయర్, డిప్యూటీ మేయర్ పదవులను కోల్పోయామని చెప్పారు. ఈ మేయర్, డిప్యూటీ మేయర్ టర్మ్ పూర్తి కాకముందే మేయర్ పీఠాన్ని బీజేపీ ఎక్కుతుందని సంచలన వ్యాఖ్యలు చేశారు."ఇది నా మాటగా చెబుతున్నాను. మేయర్, డిప్యూటీ మేయర్ టర్మ్ ముగిసేలోపు సీన్ రివర్స్ చేసి చూపిస్తాం" అని అర్వింద్ అన్నారు. ఇక్కడికి అక్బరుద్దీన్ ఒవైసీ వచ్చి హిందువులను దూషించినా... ఆత్మాభిమానాన్ని చంపుకుని కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు ఎంఐఎంతో కలిసిపోయాయని తీవ్ర విమర్శలు చేశారు.


### బీజేపీ మద్దతుతో ఆలియాబాద్ మున్సిపాలిటీని

# దక్కించుకున్న కాంగ్రెస్

- బీజేపీ, ఇతరులు మద్దతివ్వడంతో చైర్‌పర్సన్‌గా ఎన్నికైన శిరీష
- ఆలియాబాద్‌లో 20కి గాను ఎనిమిది స్థానాలు గెలిచిన కాంగ్రెస్
- ఏ పార్టీకి రాని సంపూర్ణ మెజారిటీ



**హైదరాబాద్,ఫిబ్రవరి16,**
తెలంగాణ వ్యాప్తంగా కార్పొరేషన్ మేయర్లు, మున్సిపల్ ఛైర్‌పర్సన్‌ల ఎన్నిక ప్రక్రియ కొనసాగుతోంది. హంగ్ వచ్చిన చోట్ల ఆసక్తికర పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా ఆలియాబాద్ మున్సిపాలిటీని బీజేపీ మద్దతుతో కాంగ్రెస్ పార్టీ దక్కించుకుంది. ఆలియాబాద్ మున్సిపల్ ఛైర్‌పర్సన్‌గా కాంగ్రెస్‌కు చెందిన కంఠం శిరీష ఎన్నికయ్యారు. బీజేపీ, ఇతరుల మద్దతుతో ఈ మున్సిపాలిటీ కాంగ్రెస్ సొంతమైంది.



### ఉత్తర కొరియాలో

# వారసత్వ పోరు

**ఇంటర్నెట్ డెస్క్,ఫిబ్రవరి16**
ఉత్తర కొరియాలో అధికార పీఠం కోసం ఓ ఆసక్తికరమైన కుటుంబ పోరుకు రంగం సిద్ధమవుతున్నట్లు కనిపిస్తోంది. దేశాధినేత కిమ్ జోంగ్ ఉన్ వారసురాలిగా ఆయన టీనేజ్ కూతురు కిమ్ జు యే దాదాపు ఖరారైనట్లు దక్షిణ కొరియా నిఘా సంస్థ (ఎన్ఐఎస్) అంచనా వేసిందిూ

### లక్ష లోపునకు

# బంగారం ధర?

- పముఖ స్ట్రాటజిస్ట్ అమిత్ గోయల్ జోస్యం
- 2027 చివరి నాటికి బంగారం ధర రూ.లక్ష లోపునకు పడిపోతుందని అంచనా
- ఇప్పటికే రికార్డు స్థాయి నుంచి 13.5% తగ్గిన పసిడి ధరలు

ముంబై: బంగారం ధరలు సమీప భవిష్యత్తులో భారీగా పడిపోయే అవకాశం ఉందని, 2027 చివరి నాటికి 10 గ్రాముల బంగారం ధర రూ.లక్ష లోపునకు దిగిరావొచ్చని ప్రముఖ ఆర్థికవేత్త, పేస్ 360 చీఫ్ గ్లోబల్ స్ట్రాటజిస్ట్ అమిత్ గోయల్ సంచలన అంచనా వేశారు. ఇటీవలి కాలంలో రికార్డు గరిష్ఠాలకు చేరిన పసిడి ధరలు ఇప్పటికే కొంతమేర తగ్గుముఖం పట్టిన నేపథ్యంలో, ఈ కరెక్షన్ మరింత లోతుగా ఉండబోతోందని ఆయన హెచ్చరించారు.



### విశాఖలో అంతర్జాతీయ నౌకాదళ

# ఉత్సవాలు

**ఇంటర్నెట్ డెస్క్,ఫిబ్రవరి16**
భారత నౌకాదళం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించే 'అంతర్జాతీయ నౌకాదళ సమీక్ష' (ఐఎఫ్ఆర్-2026) నిన్న విశాఖపట్నంలో ఘనంగా ప్రారంభమైంది. మన దేశంలో మూడోసారి జరుగుతున్న ఈ మెగా ఈవెంట్‌కు విశాఖపట్నం రెండోసారి వేదిక అయింది. 2016లో జరిగిన ఐఎఫ్ఆర్ తర్వాత మరోసారి 2026లోనూ విశాఖనే ఎంపిక చేయడం ద్వారా నగర ప్రాధాన్యతను భారత నౌకాదళం మరోసారి చాటిచెప్పింది.

# మల్లన్న స్వామికి ఘనంగా బండ్ల ఊరేగింపు





**రాయల్ పోస్ట్ న్యూస్ టేక్మాల్ ఎక్లాస్పూర్**

టేక్మల్ మండల పరిధిలోని ఏ క్లాస్ పూర్ గ్రామంలో ఈరోజు మా శ్రీ మల్లికార్జున స్వామి దేవాలయంలో మహాశివరాత్రిని పురస్కరించుకొని బండ్ల ఊరేగింపు మల్లికార్జున స్వామి ఆలయంలో తీర్థ ప్రసాదాలు ఒడి బియ్యం ముడుపులు మొక్కుకున్న మొక్కులు నెరవేరుతాయి అని ఇక్కడి గ్రామస్తుల నమ్ముతారు సుమారుగా 100 సంవత్సరాల మల్లన్న స్వామి ఆలయానికి ప్రత్యేకత ఉందని చుట్టుపక్క గ్రామాల నుండి పెద్ద సంఖ్యలో మల్లన్న స్వామిని దర్శించుకోవడానికి ప్రజలు ఇక్కడికి వస్తారు ప్రతి మహాశివరాత్రి రోజు ఇక్కడ బండ్ల ఊరేగింపు కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహిస్తారు మల్లన్న స్వామి దర్శించుకున్న ప్రతి వారు మొక్కుకున్న కోరికలు కొంగు బంగారం అవుతావని ఇక్కడి గ్రామస్తుల పూర్వం నుండి వస్తున్నటువంటి ఆనవాయితీ సమాధానంలో గ్రామం మెదక్ జిల్లా, టేక్మాల్ మండలంలోని ఎక్లాస్పూర్ గ్రామంలో వెలసిన శ్రీ మల్లికార్జున స్వామి గురించి. ఈ క్షేత్రం స్థానికంగా మరియు చుట్టుపక్కల మండలాల్లో ఎంతో పేరుగాంచింది. దీనికి సంబంధించిన విశేషాలు ఇక్కడ ఉన్నాయిఆలయ విశిష్టత

ఎక్లాస్పూర్ మల్లికార్జున స్వామి ఆలయం ఒక పురాతనమైన మరియు మహిమాన్వితమైన క్షేత్రంగా భక్తుల నమ్మకం. ఇక్కడి స్వామిని దర్శించుకుంటే కోరిన కోర్కెలు తీరుతాయని, ముఖ్యంగా సంతానం లేని వారు, వివాహం ఆలస్యమవుతున్న వారు ఇక్కడ మొక్కులు చెల్లించుకుంటారు. వార్షిక జాతర మరియు ఉత్సవాలుఈ ఆలయంలో ప్రతి ఏటా మహాశివరాత్రి మరియు సంక్రాంతి పండుగను పురస్కరించుకుని పెద్ద ఎత్తున ఉత్సవాలు నిర్వహిస్తారు లి మల్లికార్జున స్వామి జాతర: సాధారణంగా జనవరి లేదా ఫిబ్రవరి మాసంలో (మకర సంక్రాంతి తర్వాత) ఇక్కడ ఘనంగా జాతర

వంటి కార్యక్రమాలు భక్తులను విశేషంగా ఆకర్షిస్తాయి. భక్తుల రద్దీ: టేక్మాల్ మండలంతో పాటు అల్లాదుర్గం, రేగోడ్ మరియు జోగిపేట ప్రాంతాల నుండి భక్తులు ఎడ్ల బండ్లు, ట్రాక్టర్లలో తరలివస్తారు. క్షేత్ర విశేషాలు ప్రకృతి సౌందర్యం: ఈ ఆలయం చుట్టూ ఉన్న పొలాలు, ప్రశాంతమైన వాతావరణం భక్తులకు ఆధ్యాత్మిక ప్రశాంతతను అందిస్తాయి. అభివృద్ధి: ఇటీవల కాలంలో దాతల సహకారంతో ఆలయ ప్రాంగణాన్ని మరియు భక్తుల సౌకర్యార్థం మండపాలను అభివృద్ధి చేశారు. ఎలా చేరుకోవాలి? మెదక్ నుండి: మెదక్ జోగిపేట రోడ్డు మార్గంలో టేక్మాల్ చేరుకుని, అక్కడ నుండి ఎక్లాస్పూర్‌కు సులభంగా చేరుకోవచ్చు (సుమారు 5-8 కి.మీ దూరం). రవాణా: ఆటోలు , ప్రైవేట్ వాహనాలు టేక్మాల్ నుండి నిరంతరం అందుబాటులో ఉంటాయి. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు యువతి యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# ఆకస్మిక తనిఖీ



**జిల్లా కలెక్టర్ హనుమంతరావు**
**పేదలకు మెరుగైన వైద్యం అందించాలి**

**రాయల్ పోస్ట్ మోటకొండూరు ఫిబ్రవరి 16 జిల్లా ఇంచార్జ్**

ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. సోమవారం మోటకొండూర్ మండల కేంద్రంలోని ప్రాథమిక వైద్యశాల, మాటూరు గ్రామంలోని పల్లె దవాఖనాని ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతి రోజు ఓ. పి కి ఎంతమంది వస్తున్నారని ఆరా తీశారు. ఆసుపత్రిలో డాక్టర్, మెడికల్ సిబ్బంది అందరూ వచ్చారా లేదా అని హాజరు రిజిస్టర్ పరిశీలించారు. హాజరు రిజిస్టర్ తనిఖీలో బాగంగా మాటూరు పల్లె దవాఖానలో అనధికారిక విధులకు గైర్హాజరు అయిన ఎం.పి. హెచ్. ఏ విజయరాణి కి షోకాజ్ నోటీసు జారీ

చేశారు. ఆసుపత్రికి వచ్చిన సోమయ్య అనే వృద్ధుడిని కలెక్టర్ ప్రత్యక్షంగా మాట్లాడి ఎందుకు వచ్చారని, ఏమీ సమస్య ఉందని అడిగి తెలుసుకున్నారు. సోమయ్య తన భార్యకు జ్వరం వచ్చిందని చెప్పడంతో సిబ్బంది వారి ఇంటికి వెళ్లి మందులు ఇచ్చి రావాలని కలెక్టర్ ఆదేశించారు. ఆసుపత్రిలో సిబ్బంది అందిస్తున్న వైద్య సేవలపై అభిప్రాయాలు అడిగి తెలుసుకున్నారు. అవసరమైన మందులు అన్ని ఇస్తున్నారా లేదా అని అడిగి తెలుసుకున్నారు. డాక్టర్, సిబ్బంది అందరూ సమయపాలన పాటించి ఆసుపత్రికి వచ్చే రోగులకు నాణ్యమైన వైద్యం అందించాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో పేద ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని కలెక్టర్ తెలిపారు. ఈ తనిఖీలో సంబంధిత వైద్యాధికారులు సిబ్బంది పాల్గొన్నారు.




# చందేపల్లిలో అంగరంగ వైభవంగా శ్రీ భవానీ సిద్ధేశ్వర స్వామి దివ్య కళ్యాణ మహోత్సవం

**రాయల్ పోస్ట్ మోటకొండూరు ఫిబ్రవరి 16 జిల్లా ఇన్చార్జ్**

యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలం లోని చందేపల్లి గ్రామంలో శ్రీ సిద్ధేశ్వర స్వామి దేవాలయంలో శ్రీ సిద్ధేశ్వర స్వామి 20వ వార్షికోత్సవ బ్రహ్మోత్సవాలు రెండవ రోజు ఘనంగా జరిగాయి. మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ఉదయం ఉపవాస దీక్షకులు స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ధ్వజారోహణం మరియు సిద్ధేశ్వర స్వామికి ప్రత్యేక అభిషేక పూజలు, బిల్వార్చనము మంత్రపుష్పము మంగళహారతి కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. రాత్రి 9:45 గంటలకు శ్రవణా నక్షత్రయుక్త మేష లగ్న పుష్కరాంశ సుముహూర్తమున శ్రీ భవానీ సిద్ధేశ్వర స్వామి దివ్య కళ్యాణ మహోత్సవ కార్యక్రమం ఆలయ ధర్మకర్తలు సుదగాని భారతమ్మ జయరాములు గౌడ్, సుదగాని మంజుల మల్లేష్ గౌడ్ కన్నుల పండుగగా నిర్వహించారు. అనంతరం రథోత్సవం గ్రామ ప్రజలు యువకులు మహిళలు చిన్నారులు వైభవంగా నిర్వహించారు. అనంతరం ఆలయ ధర్మకర్తలను సర్పంచ్, ఉప సర్పంచ్, గ్రామ పెద్దలు యువకులు ఘనంగా సన్మానించారు. సర్పంచ్ ఉప సర్పంచ్



లను ఆలయ ధర్మకర్తలు శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో సిద్ధాంత కళాప్రపూర్ణ బ్రహ్మశ్రీ దైవజ్ఞ సత్యనారాయణ శాస్త్రి సిద్ధాంతి, పండిత్ ఆకుల కోటేశ్వర్ వీరశైవ ఆలయ ప్రధాన అర్చకులు, సర్పంచ్ బోట్ల నగేష్, ఉప సర్పంచ్ ఏనుగు అంజిరెడ్డి, వార్డు సభ్యులు గంగరాజు నాగరాజు, దుధిపాల జ్యోతి, బోట్ల సంజీవ, కందారపు మంజుల, గ్రామ ప్రజలు యువకులు మహిళలు చిన్నారులు భక్తులందరూ అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు అయ్యారు.

# సంచలన స్వతంత్ర సర్పంచ్

**- అనుముల మండలంలోఅతి చిన్న వయసులో స్వతంత్ర అభ్యర్థిగా విజయం సాధించిన.. వేణు**

**రాయల్ పోస్ట్ న్యూస్ నల్గొండ ఫిబ్రవరి 16/**

పెరమళ్ళ వేణు గోపాల్ 2025 డిసెంబర్ లో జరిగిన తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా అత్యధిక మెజార్టీతో గెలుపొంది... కుప్పాస్ పల్లి గ్రామపంచాయతీమొదటి సర్పంచ్ విజయం సాధించారు.. అంతకుముందు విద్యార్థి నాయకుడిగా ఎన్నో సామాజిక కార్యక్రమాలు జిల్లాస్థాయిలో విద్యార్థి నాయకుడిగా మంచి పేరు ప్రఖ్యాతి సంపాదించి నారు..

ఎంఏ "బీఈడీ "టిటిసి "పూర్తి చేసి చదువుకున్న యువకులు రాజకీయాల్లోకి వచ్చి ప్రజాస్వామ్య విధానాలను అమలుపరుస్తారని వ్యాపార రాజకీయాలు నడుస్తున్న కాలంలో ఎలాంటి డబ్బు పంపిణీ చేయకుండా గ్రామ ప్రజలందరికీ తనను గెలిపిస్తే గ్రామపంచాయతీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని వాగ్దానం ఇచ్చి.. రాష్ట్రస్థాయిలో ఉత్తమ గ్రామ పంచాయతీగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యంగా ముందుకెళ్తానని వాగ్దానం చేసి గెలుపు విజేతరాలకు చేరడం జరిగింది .తెలంగాణ రాష్ట్రంలో ఉత్తమ గ్రామ పంచాయతీలైన... "కరీంనగర్ జిల్లా అంకాపూర్" వరంగల్ జిల్లా గంగదేవిపల్లి" మహబూబ్నగర్ జిల్లా హాజీపూర్" రంగారెడ్డి జిల్లా ఉత్తమ గ్రామపంచాయతీలుగా తీర్చిదిద్దుతానని వాగ్దానం చేసి. ముందుకు సాగుతున్న అతి తక్కువ వయసు గల సర్పంచ్ గా రికార్డును సొంతం చేసుకున్నాడు.

అనుముల మండలంలో ఉత్తమ గ్రామ పంచాయతీగా జిల్లాలో ఉత్తమ పంచాయతీగా రాష్ట్రంలో ఉత్తమ పంచాయతీగా నిర్మల్ హృదయ పురస్కారం అందుకోవడమే




తమ లక్ష్యంగా రాష్ట్రపతి చేత ఉత్తమ గ్రామపంచాయతీ సర్పంచిగా ఎన్నిక కావడం తమ శక్తి సామర్థ్యాలన్నీ జోడించి ముందుకు వెళ్తానని పేర్కొన్నారు.

# ప్రజా సమస్యలు అధికారులదాప్రజా ప్రతినిధులదా

**ప్రశ్నించే హక్కు నల్గొండ మానవ హక్కుల పరిరక్షణ సంస్థ ఉమ్మడి నల్గొండ జిల్లా**

**రాయల్ పోస్ట్ న్యూస్ నల్గొండ ఫిబ్రవరి 16/**

నేటి సమాజంలో తరచుగా గ్రామ స్థాయి నుండి మొదలుకొని రాష్ట్ర స్థాయి వరకు కొంతమేరకు ఒక కుటుంబానికి మరొక కుటుంబానికి చిన్న తరహాలో గానీ పెద్ద తరహాలో గానీ ఏదైనా తగాదాలు వస్తే సంబంధిత పోలీస్ అధికారుల దృష్టికి వెళితే అక్క స్టేషన్ అధికారి కేసులు కోర్టు దాకా ఎదుకు ఏదైనా ఉంటే మీ ఇరువర్గాల పెద్ద మనుషులను పిలుచుకొని సమస్యను సామరస్యంగా చేసుకోవాలని సలహా ఇస్తారు కానీ ఇక్కడే అసలైన సమస్య మొదలవుతుంది ఒకవేళ పెద్ద మనుషులు గానీ ప్రజా పతినిధులు గానీ సమస్యను సాల్వ్ చేసే ఆలోచన వస్తారు కానీ అక్కడ ఎవరో ఒకరు అవతల వర్గము లేదా ఇవతల వర్గము ఎవరో ఒకరు ఆ రోజు ఫలానా పార్టీలోకి తిరిగి ఫలానా వ్యక్తి మనల్ని ఇట్లా ఓడించారు అనే భావజాలం తీసుకొస్తారు అప్పుడు సమస్య ఇంకా ఎక్కువ తీసుకొచ్చే ప్రమాదం పెరుగుతుంది అందుకు ఆ రోజు వరకు టైం అయిపోతే ఆ రోజు ఇదివరకు సంబంధించిన పెద్ద మనుషులు డిపాజిట్ ల రూపంలో గా పెద్ద మనుషుల ఖర్చుల రూపంలో గానీ ఇరువర్గాల దగ్గర నుంచి ఆర్థికంగా కొంత వసూలు చేసుకుని అయినా కూడా సమస్యలను మరుసటి రోజుకు వాయిదా వేసి పంతాలకు రెచ్చగొట్టి వ్యక్తిగతంగా కొట్లాడుకునేటట్లు చేసి మండల స్థాయి గాని గ్రామస్థాయి అని అధికారులకు మేము పలానా పార్టీ పలాన పార్టీ మనుషులం అని గ్రామస్థాయి ప్రజా ప్రతినిధి నుంచి మొదలు పెడితే రాష్ట్ర స్థాయి ప్రజా ప్రతినిధి వరకు తీసుకువెళ్లి ఇరు వర్గాలకు ఆర్థికంగా నష్టం కలిగించి మానసికంగా కృంగికృషించే విధంగా చాలా కుటుంబాలు దిక్కుతోచని స్థితిలో నలిగిపోతున్న ఎంతోమంది ప్రజలు అయితే ఇక్కడ గ్రామస్థాయిలో ఎవరు ఎవరికి న్యాయం చేస్తున్నారు అని అవగాహన కలిగి ఉంటారు అప్పుడు ఎవరైతే ముందున్న రాజకీయం ఎదుగుదలుచుకున్న వారికి ఫలానా పార్టీ అనే ముద్ర ఉన్న వ్యక్తికి ఆ వ్యక్తి పలానా టైం లో అన్యాయంగా అక్రమంగా ఈ వర్గాల మధ్యల న్యాయం చేయలేక ఏదో రకంగా చేతులు దుప్పుకునే టైము ముందు ఉన్న తమ రాజకీయ పార్టీకి అన్యాయం జరిగే సమస్య పుట్టుకొస్తోంది అయితే ఇక్కడ మరి ముఖ్యంగా ఈ తరం ఈ క్షణంలో ఉన్నటువంటి ప్రజా ప్రతినిధులు కానీ అధికారులు కానీ సరైన కార్యక్రమం లో చట్టాలకు అనుకూలంగా ప్రజల ఆత్మ గౌరవాన్ని ప్రజల మనోధైర్యాన్ని కోల్పోకుండా బలమైన



పాలన చేయాలని మా మానవ హక్కుల పరిరక్షణ సంస్థ తరఫున సమస్యలను న్యాయపరంగా తేల్చి అందరి దృష్టిలో మానవతావాదిగా నిలుపుకోవాలని అధికారులకు కానీ ప్రజాప్రతినిధులకు గాని సానుకూలంగా తెలియజేస్తుంన్నము

# 42 శాతం బీసీ రిజర్వేషన్ల అమలులో ప్రభుత్వం విఫలం

**తెలంగాణ బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షులుగా కంచిగారి ప్రవీణ్ ముదిరాజ్ నియామకం**
**జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య**

**రాయల్ పోస్ట్ న్యూస్**

హైదరాబాద్, ఫిబ్రవరి 16: బీసీలకు ఇచ్చిన హామీ మేరకు 42శాతం రిజర్వేషన్లను అమలు చేయడంలో కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్య అన్నారు. తెలంగాణ బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షులుగా కంచిగారి ప్రవీణ్ ముదిరాజ్ ను నియమిస్తూ జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్య సోమవారం నియామకపు పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీలకు 42 శాతం రిజర్వేషన్లపై చట్టం చేసి అమలు చేయరా అని ప్రశ్నించారు. రాజ్యాంగబద్ధమైన హక్కులను పాలకులు కాలరాస్తున్నారని, బీసీ వ్యతిరేఖ దోరణి విడనాడి.. బీసీలకు న్యాయం జరిగే విధంగా చూడాలని ఆయన డిమాండ్ చేశారు. తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్.కృష్ణయ్య, జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ గవ్వల భరత్ కుమార్ లకు ఈ సందర్భంగా ప్రవీణ్ ముదిరాజ్ కృతజ్ఞతలు తెలియజేశారు. బీసీల హక్కుల సాధన కోసం నిరంతరం పోరాటం చేస్తామని ఆయన అన్నారు. బీసీ రిజర్వేషన్ల సాధనే లక్ష్యంగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పల్లె నుంచి పట్నం వరకు బీసీ ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని తెలిపారు. ప్రభుత్వం బీసీ రిజర్వేషన్లు అమలు చేసే వరకు ఈ ఉద్యమం కొనసాగుతుందని ఆయన పేర్కొన్నారు.



రాయల్ పోస్ట్
సామాజిక, రాజకీయ తెలుగు దిన పత్రిక
మంగళవారం,ఫిబ్రవరి17,2026

# అన్నదానం... ఎంతో పుణ్యకార్యం ప్రభుత్వ విఫ్, ఎమ్మెల్యే శ్రీరామచంద్రనాయక్





**రాయల్ పోస్ట్ న్యూస్ మహబూబాబాద్,ఫిబ్రవరి16:**

అన్నం పరబ్రహ్మ స్వరూపమని, అలాంటిది పది మందికి పంచి పెట్టడమే మహాదానమని ప్రభుత్వ చీఫ్ విఫ్, ఎమ్మెల్యే శ్రీరామచంద్ర నాయక్ అన్నారు. ఆకలితో ఉన్నవారికి అన్నదానం చేయడం ఎంతో పుణ్యకార్యమని ఆయన పేర్కొన్నారు. కురవి భద్రకాళి సమేత శ్రీ వీరభద్ర స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మహాశివరాత్రి పండుగ సందర్భంగా సోమవారం మహబూబాబాద్ జిల్లా కురవిలో శ్రీ వీరభద్ర స్వామి సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... అన్ని దానాల్లోకెల్లా అన్నదానం ఎంతో పుణ్యమైందని అన్నారు. ఓ సంస్థను స్థాపించి... గత 10 సంవత్సరాలుగా విజయవంతంగా అన్నదానం నిర్వహించడం ఆషామాషీ కాదన్నారు., ఎంతో సేవా తత్పరరత ఉన్నవారికే అది సాధ్యం అవుతుందన్నారు. కురవి శ్రీ వీరభద్రస్వామి బ్రహ్మోత్సవాలు చరిత్రలో ఓ మైలురాయి అని అభివర్ణించారు. ప్రతి ఒక్కరూ సంపాదనలో కొంత దానధర్మాలకు కేటాయించాలని సూచించారు. అన్నింటికంటే దైవ కార్యంలో నిమగ్నులవ్వడం కొందరికే వీలవుతుందని, అ కొందరిలో శ్రీ వీరభద్రస్వామి సేవా సమితి ప్రతినిధులు అందిస్తున్న సేవ ఆదర్శప్రాయమన్నారు. అన్నదాన కార్యక్రమానికి సహకరించిన, హాజరైన ప్రముఖులను ఈ సందర్భంగా సేవా సమితి ప్రతినిధులు ఘనంగా సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా ప్రతినిధులు మాట్లాడుతూ తాము కేవలం నిమిత్త మాత్రులమేనని, అంతా దైవానుగ్రహమేనని తెలిపారు. బంధుమిత్రుల, దాతల సహకారం తమలో సేవాభావాన్ని పెంచిందన్నారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ కె. రవీందర్ రెడ్డి, ఆలయ ఈఓ ఎస్.సత్యనారాయణ, ఆలయ మాజీ చైర్మన్ మేకల దామోదర్ రెడ్డి, ఉత్సవ కమిటి సభ్యులు కాసుల మల్లికార్జున్, డి. జనార్దన్ రెడ్డి, శ్రీ వీరభద్రసేవా సమితి అధ్యక్షుడు షాబాద్ వెంకటేశం, ప్రధానకార్యదర్శి కాసుల వినోద్, కాసుల శ్వేత, శకుంతల, నర్రా దేవేందర్, విజయ్ భారతి, కొండూరు వినోద్ కుమార్, సంజన, విశ్వనాథం, విజయ, సంధ్య, శ్యామ్, అండాలు, రాణి, కాసుల రమణ, స్రవంతి, కాసుల మల్లికార్జున్, స్వాతి, కాసుల చంద్రుడు, లక్ష్మీ, మౌనిక, నర్రా సాయి, కిషోర్, శివాని, తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా లింగోద్భవ పూజలు



**రాయల్ పోస్ట్ న్యూస్ హైదరాబాద్,ఫిబ్రవరి 16:**

మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని ఆదివారం అర్ధరాత్రి ఆలయాల్లో లింగోద్భవ పూజలు అత్యంత వైభవంగా జరిగాయి. లింగోద్భవ మూర్తికి ఆర్ధరాత్రి ఏకాదశ అభిషేకాలు నిర్వహించారు. కాచిగూడ నెహ్రునగర్ లోని శ్రీ ఉమా మహేశ్వర దేవాలయంలో భక్తులు లింగోద్భవ వేళ దీపాలు వెలిగించి హారతులు ఇచ్చారు. సర్వేశ్వరుడు మహా లింగాకృతునిగా ఆవిర్భవించిన సమయాన్ని లింగోద్భవంగా ఆలయాల్లో విశేష పూజలు నిర్వహించడం అనవాయితీగా వస్తోంది. కాచిగూడలోని శివాలయాల్లో ఏక రుద్రాభిషేకం, కళ్యాణోత్సవంతో పాటు లింగోద్భవ పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయాల్లో భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని శివపార్వతులను దర్శించుకున్నారు. తెలంగాణ విద్యార్థి జేఏసీ చైర్మన్ వేముల రామకృష్ణ, సీనియర్ కాంగ్రెస్ నేత, జిహెచ్ఎంసి మాజీ ఫ్లోర్ లీడర్ దిడ్డి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా శ్రీ మహా శివరాత్రి జాగరణ మహోత్సవ వేడుకలు





**- రహీంపుర ప్లే గ్రౌండ్ లో శివ నామస్మరణలతో వెల్లే విరిసిన ఆధ్యాత్మిక శోభ**

**రాయల్ పోస్ట్ న్యూస్ హైదరాబాద్, ఫిబ్రవరి 16:**

శ్రీ మహాశివ రాత్రి జాగరణ మహోత్సవం ఆదివారం రాత్రి రహీంపురా ప్లే గ్రౌండ్ లో అత్యంత వైభవంగా జరిగింది. గత 15 సంవత్సరాలు గా శ్రీ మహాశివ రాత్రి జాగరణ సేవా సమితి అధ్యక్షులు మాడిశెట్టి సదానందం గుప్తా ఆధ్వర్యంలో భారీ ఎత్తున నిర్వహిస్తున్నారు. మహాశివ రాత్రి సందర్భంగా జాగరణ లో పలు కార్యక్రమాలు భక్తులను పరవశింప జేశాయి. వేదిక పై వివిధ దేవతా మూర్తుల ప్రత్యేక పూజల అనంతరం జై భవాని కీర్తన్ మండల్ ద్వార భజనలు జరిగాయి. ఢిల్లీ కి చెందిన మౌంటీ నటరాజ్ గ్రూప్ వివిధ దేవతా మూర్తుల వేశాధారనలు, సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంకు ముఖ్య అతితిగా ఎంఎల్ సి బొగ్గారపు దయానంద్, మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ గడ్డం శ్రీనివాస్ యాదవ్, పూస్తే శ్రీకాంత్, సామాజిక వేత ఠాగూర్ గోపాల్ సింగ్, బద్రి సింగ్, మాజీ కార్పొరేటర్లు శంకర్ యాదవ్, శశి కల కృష్ణ, మంగళాట్ ఇన్స్పెక్టర్ రాఘవేందర్, బాస్ మాజీ అధ్యక్షులు, క్యాతం రాధాకృష్ణ, సేవా సమితి ప్రధాన కార్యదర్శి రాజన్ కుమార్, కోశాధికారి రంజిత్ కుమార్, అదనపు కోశాధికారి రాజేందర్ సింగ్, ఆర్గనైసింగ్ కార్యదర్శి తోట శ్రవణ్ కుమార్, సలహాదారులు, రవీందర్ సింగ్, శ్రీధర్ బాబు, సత్యనారాయణ, సచిన్ రాజ్ సింగ్, శ్రీధర్ బాబు, సత్యనారాయణ, డి శైలేందర్ సింగ్, గోపాల్ సింగ్, వరప్రసాద్, శ్రీనివాస్, కే నరేష్ గుప్తా, శివ, యాద శ్రీనివాస్ గుప్తా, బ్లరాజ్ గౌడ్, నర్సింలూ గుప్తా, ఐలేన్ గౌడ్, హరీష్, పాండు తదితరులు పాల్గొన్నారు., ఈ సందర్భంగా భక్తులకు, అన్న ప్రసాద వితరణ చేశారు.

# భూ హక్కులు, వ్యవసాయ, గ్రామీణాభివృద్ధి, పర్యావరణ రిపోర్టింగ్ పై ఒక్క రోజు శిక్షణా తరగతులు.....

**రాయల్ పోస్ట్ న్యూస్**

హైదరాబాద్ ఖీవఏ 16/

ఈ నెల 18వ తేదీన ఉదయం 9-00 గంటల నుండి సాయంత్రం 5-00 గంటల వరకు నాంపల్లిలోని తెలగాంణ మీడియా అకాడమి ఆడిటోరియంలో ఈ శిక్షణా కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు. ఈ శిక్షణా కార్యక్రమంలో భూ చట్టాలు- భూ సమస్యల పరిష్కారం, వ్యవసాయం-అనుబంధ రంగాలలో ప్రభుత్వ స్కీములు, బ్యాంకు రుణాలు, పర్యావరణ భద్రత, చెరువులను కాపాడుకోవడం, జర్నలిస్టుల నైతిక నియమావళి, మీడియా-చట్టాలు, డిజిటల్ రిపోర్టింగ్, వ్యవసాయం, రైతు సమస్యలు, గ్రామీణ ప్రాంతాలు, రెవెన్యూ అంశాలపై జర్నలిస్టులకు అవగాహన కల్పించడంతోపాటు రిపోర్టింగ్ లో పర్యావరణ, సాంకేతిక అంశాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా నిపుణులు వివరించనున్నట్లు ఆయన తెలిపారు. మీడియా రంగం వేగంగా రూపాంతరం చెందుతున్న నేపథ్యంలో జర్నలిస్టులు నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని అవగాహన చేసుకుని, సమాజానికి నిష్పక్షపాత, బాధ్యతాయుతమైన సమాచారం అందించాల్సిన అవసరం ఉందని కార్యదర్శి పేర్కొన్నారు. ఈ శిక్షణ ద్వారా జర్నలిస్టులు తమ వృత్తిపరమైన ప్రతిభను మరింత పెంపొందించుకునే అవకాశం లభిస్తుందని తెలిపారు.

# దళితులను రక్షించేందుకు జాతీయ ఎస్సీ కమిషన్ ఎల్లప్పుడూ కృషి చేస్తుంది...

**రాయల్ పోస్ట్ న్యూస్ సూర్యాపేట జిల్లా ఇన్చార్జి యం. ఏ అజీజ్ స్టాఫ్ రిపోర్టర్.**

సూర్యాపేట జిల్లా కోదాడ ఫిబ్రవరి 16/

కర్ల రాజేష్ హత్య కేసుపై అధికారులపై జాతీయ ఎస్సీ కమిషన్ ఆగ్రహం.. దళితులను రక్షించేందుకు జాతీయ ఎస్సీ కమిషన్ నిరంతరం కృషి చేస్తుందని జాతీయ షెడ్యూల్ కులాల కమిషన్ సభ్యుడు వడ్డేపల్లి రామచంద్ర రావు స్పష్టం చేశారు.సోమవారం కోదాడ పట్టణంలో ఇటీవల పోలీసు లాక్ ఆఫ్ డెత్ కు గురైన కర్ల రాజేష్ కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా రాజేష్ తల్లి లలితమ్మతో రాజేష్ మృతికి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ నుండి మంజూరైన పెన్షన్ పత్రాన్ని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అడిషనల్ డీజీ చౌహన్ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ సమక్షంలో రాజేష్ తల్లి లలితమ్మకు అందజేశారు. అనంతరం కోదాడ ఆర్డీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కమీషన్ సభ్యులు మాట్లాడుతూ, కర్ల రాజేష్ కేసు పత్రికల్లో చూసి జాతీయ ఎస్సీ కమిషన్ సుమోటో కింద కేసు నమోదు చేసిందన్నారు. కమిషన్ కేసులో ప్రవేశించిన అనంతరం ఎఫ్ఐఆర్ నమోదు చేశారని, రాజేష్ మృతి పై నేటి వరకు చార్జీ సీటు ఎందుకు వేయలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారులు చార్జిషీట్ కు సమయం కోరారని కాగా కమిషన్ చార్జిషీటు వెంటనే



దాఖలు చేయాలని ఆదేశించినట్లు పేర్కొన్నారు. కేసులో బాధ్యులైన సిఐపై చర్య తీసుకోవడమే కాక, ఎస్సైపై వెంటనే చర్యలు తీసుకోవాలని అడిషనల్ డీజీ, జిల్లా ఎస్పీలని ఆదేశించారు. పది రోజుల్లో రీ పోస్టుమార్టం చేసి నివేదికను అందించాలని ఆదేశించారు. 1989 జాతీయ ఎస్సీ ఎస్టీ కమిషన్ సెక్షన్ 4 ప్రకారం కమిషన్ ఆదేశాలకు అనుగుణంగా అధికారులు జవాబు ఇవ్వకపోతే నిర్లక్ష్యపు యాక్ట్ ప్రకారం సస్పెన్షన్ తో పాటు ఆరు నెలలు జైలు ఉంటుందని హెచ్చరించారు. రాజేష్ తల్లికి పెన్షన్ మంజూరు చేయడం జరిగిందని, మూడు రోజుల్లో ఉద్యోగం, డబుల్ బెడ్ రూమ్ ఇల్లు లేదా ఉన్న స్థలంలో ఇల్లు కట్టుకోవడానికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని, మూడు ఎకరాల భూమి ఇచ్చేందుకు కలెక్టర్ అంగీకరించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వారి వెంట అడిషనల్ డిజి డిఎస్ చౌహన్, కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్, ఎస్పీ నరసింహ, ఆర్డీవో సూర్యనారాయణ, డిఎస్పి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా సంక్షేమ అధికారి దయానందరాణి, తదితరులు పాల్గొన్నారు.

# కంఠమహేశ్వర స్వామి ఆలయానికి 60 వేలు విరాళం

**రాయల్ పోస్ట్ న్యూస్ సూర్యాపేట జిల్లా ఇన్చార్జి యం. ఏ అజీజ్ స్టాఫ్ రిపోర్టర్.తుంగతుర్తి ఫిబ్రవరి 16/**

కొత్తగూడెం లోని కంఠమహేశ్వర స్వామి ఆలయానికి విరాళం అందజేసిన సర్పంచ్ రమేష్.మండల పరిధిలోని కొత్తగూడెం గ్రామంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో నిర్మిస్తున్న కంఠమహేశ్వర స్వామి ఆలయనికి గ్రామ సర్పంచ్ రమేష్ 40 వేల రూపాయల ఆర్థిక సహాయం ఇరవై వేల రూపాయల విలువ గల విద్యుత్ సామాగ్రి సోమవారం గౌడ సంఘం నాయకులకు అందజేశారు అలాగే ఉప సర్పంచ్ మహేష్ ఆలయ నిర్మాణానికి తన వంతు సహాయంగా 5 వేల రూపాయలు అందజేశారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు వర్ధెల్లి లింగయ్య, వగలగాని వెంకన్న, లింగయ్య,ఉషాను, వీరయ్య ,నారాయణ సత్యనారాయణ ,సందీప్, అశోక్ ,నాగరాజు, రాము ,బిక్షం ,మల్లయ్య, మంగయ్య ,ఉప్పలయ్య ,వీరభద్రం,మహేష్ తదితరులు పాల్గొన్నారు.



రాయల్ పోస్ట్
సామాజిక, రాజకీయ తెలుగు దిన పత్రిక
మంగళవారం,ఫిబ్రవరి17,2026

## భువనగిరి మైనార్టీ గురుకులంలో చనిపోయిన విద్యార్థి ఆకాష్ కుటుంబానికి న్యాయం చేయాలని భువనగిరి ఏరియా హాస్పిటల్ వద్ద ధర్నా



**రాయల్ పోస్ట్ న్యూస్ భువనగిరి ఫిబ్రవరి 16/**

చనిపోయిన విద్యార్థి ఆకాష్ కుటుంబానికి న్యాయం చేయాలని బోనగిరి ఏరియా హాస్పిటల్ రోడ్డు మీద ధర్నా చేశారు అఖిలపక్షం నాయకులు తదనంతరం విద్యార్థి సంఘం నాయకులకు పోలీసులకు ఘర్షణ వాతావరణం నెలకొన్నది,, ప్రభుత్వం నుంచి రెండు కోట్ల ఎక్స్గ్రేషియా, విద్యార్థి కుటుంబానికి ప్రభుత్వ ఉద్యోగం, డబల్ బెడ్ రూమ్ ఇల్లు, విద్యార్థి ఆకాష్ మృతికి కారకులైన అధికారులను తక్షణమే తొలగించాలని డిమాండ్ చేశారు ఈ ధర్నాలో పాల్గొన్నవారు చనిపోయిన విద్యార్థి ఆకాష్ కుటుంబ సభ్యులు, నకిరేకల్ వఞ మీూా చిరుమర్తి లింగయ్య, బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కన్వీనర్ పల్లగొర్ల మోదీరాందేవ్, భువనగిరి మాజీ మున్సిపల్ చైర్మన్ ఎనబోయిన ఆంజనేయులు, సామాజికవేత్త బట్టు రామచంద్రయ్య,బిఆర్ఎస్ పార్టీ నాయకులు ూాం కిరణ్ కుమార్, రచ్చ శ్రీనివాస్ రెడ్డి,సుభాష్, బీసీ యువజన సంఘం జిల్లా కన్వీనర్ ఎడ్ల మహాలింగం యాదవ్, చిట్యాల మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ కూరెళ్ల లింగస్వామి, అజయ్,అంజూత్, ఆగు అశోక్,బండారి రమేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## భువనగిరి పట్టణ బీజేపీ కౌన్సిలర్ల కు సన్మానం




**రాయల్ పోస్ట్ న్యూస్ భువనగిరి ఫిబ్రవరి 16/**

భువనగిరి పట్టణ నూతన మున్సిపల్ కౌన్సిలర్ల సన్మాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. సందర్భంగా జిల్లా అధ్యక్షులు ఉట్కూరి అశోక్ గౌడ్ గారు 5 వ వార్డ్ తుమ్మల యాస్మిన్ నగేష్ ,16 వ వార్డ్ భోజన శారద, 19 వ వార్డ్ బండారు స్వర్ణలత, 21 వ వార్డ్ వంగేటి సుచరిత భాస్కర్ గార్లను సన్మానించిన అనంతరం మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ భువనగిరి పురపాలక మున్సిపల్ ఎన్నికలలో బిజెపి పార్టీ తరపున అందరూ మహిళలే ఎన్నికవ్వడం చాలా సంతోషకరమైన విషయమని పట్టణంలోని వార్డు సమస్యలపై తమ వాని వినిపిస్తూ ముందుకు వెళ్లాలని అన్నారు. ఈ సందర్భంగా పాల్గొన్నవారు మాజీ జిల్లా అధ్యక్షులు పాశం భాస్కర్ గారు, సురవి శ్రీనివాస్ గౌడ్, జిల్లా కౌన్సిల్ సభ్యులు కోళ్ల బిక్షపతి, ఆకుతోట రామకృష్ణ, మంగు నరసింహారావు, పట్టణ ప్రధాన కార్యదర్శి రాళ్లబండి కృష్ణచారి, కొలిచేలిమ మల్లికార్జున్, ఎదగాని సంతోష్, సాయి కిరణ్, ప్రవీణ్ మరియు మహిళలు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## తెలంగాణ జర్నలిస్టు యూనియన్ మోత్కూర్ మండల కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

**రాయల్ పోస్ట్ న్యూస్ మోత్కూర్ ఫిబ్రవరి 16**

యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ తెలంగాణ జర్నలిస్టు యూనియన్ నూతన మండల కమిటీ ఎన్నికలు మోత్కూర్ పట్టణంలోని ఆర్యవైశ్య సంఘ భవనంలో ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణా జర్నలిస్ట్ యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మహమ్మద్ షానూర్ బాబా ఆధ్వర్యంలో మోత్కూర్ మండల కమిటీకి చింతల నర్సయ్యను అధ్యక్షుడిగా, పబ్బు ప్రవీణ్‌ను ప్రధాన కార్యదర్శిగా శ్రీరంగం నర్సయ్యను ఉపాధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా షానుర్ మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి యూనియన్ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని తెలిపారు. మండల స్థాయిలో జర్నలిస్టుల ఐక్యత మరింత బలపడాలని వృత్తి నైతిక విలువలను కాపాడుతూ సమాజానికి నిష్పక్షపాత వార్తలను అందించాలని సూచించారుకార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు గుర్రం మల్లేష్ గుండాల మండల అధ్యక్షులు సురారపు నరేష్ ఆత్మకూరు మండల అధ్యక్షులు గడ్డం నాగరాజు సభ్యులు నాయిని ఉపేందర్ బంగారు రోజూ సోమన్న తదితరులు పాల్గొనరు



# రెండేళ్ల కాంగ్రెస్ అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలు ఆదరించారు






**రాయల్ పోస్ట్ న్యూస్ సూర్యాపేట జిల్లా ఇన్చార్జి యం. ఏ అజీజ్ స్టాఫ్ రిపోర్టర్.సూర్యాపేట జిల్లా ఫిబ్రవరి 16/**

గత రెండేళ్ల కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో ప్రవేశపెట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలు ఆదరించి కాంగ్రెస్ పార్టీకి మున్సిపాలిటీలో తిరుగు లేని విజయాన్ని అందించారని, ఎఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి గారు, రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి గారు, మార్కెట్ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి గారు, రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకులు పోతు భాస్కర్ గారు, డీసీసీ అధ్యక్షులు గుడిపాటి నర్సయ్య గారు, తెలంగాణ వ్యవసాయ, రైతు సంక్షేమ కమిషన్ సభ్యులు చెవిటి వెంకన్న యాదవ్ గారు, పిసిసి ప్రధాన కార్యదర్శి చకిలం రాజేశ్వరరావు గారు, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు యం.డి. అంజద్ అలి గారు అన్నారు. సూర్యాపేట మున్సిపాలిటీలో 31 స్థానాల్లో గెలిచిన కాంగ్రెస్ తన కౌన్సిలర్లతో పాటు మరో ముగ్గురు స్వతంత్ర కౌన్సిలర్లను కలుపుకొని చైర్మన్ మొరిశెట్టి నివేదిత లక్షాది, వైస్ చైర్మన్ గా మహమ్మద్ షఫీ ఉల్లా లను ఎన్నుకొని సోమవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో ప్రమాణ స్వీకారాన్ని ఘనంగా నిర్వహించారు. అనంతరం పట్టణంలో భారీ ఎత్తున కాంగ్రెస్ శ్రేణులు అభిమానులు ఆధ్వర్యంలో ప్రధాన వీధుల గుండా మున్సిపల్ పాలక వర్గం తో కలసి భారీ విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సూర్యాపేట మున్సిపాలిటీలో ప్రజలు కాంగ్రెస్ ను ఆదరించారని అభివృద్ధి సంక్షేమానికి పట్టం కట్టి సూర్యాపేట మున్సిపాలిటీ హస్తగతం చేశారన్నారు. గత పది ఏళ్లు పాలించిన బిఆర్ఎస్ ప్రజా సమస్యలను గాలికి వదిలిందని అందుకే ప్రజలు తగిన బుద్ధి చెప్పారని అన్నారు. గత ప్రభుత్వాల్లో జాతీయ రహదారిపై ఉన్న సూర్యాపేట జిల్లా కేంద్రం అన్ని రంగాల్లో వెనుకబడిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో సూర్యాపేట మున్సిపాలిటీ అన్ని రంగాల్లో ఆదర్శంగా ఉంచి అభివృద్ధిలో నెంబర్ వన్ గా చేస్తామన్నారు. ప్రజాసేవ చేయాలనే కృత నిశ్చయంతో ఉన్న నాయకులకే పార్టీ టికెట్లు కేటాయించిందని అదే తమ అభ్యర్థుల విజయానికి కారణమైందన్నారు. కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లంతా నిబద్ధతతో ప్రజాసేవ కోసం ముందుకు వచ్చారని వారంతా ప్రజల మధ్యలో ఉంటూ ఎప్పుడు ఎలాంటి సమస్య వచ్చిన అండగా ఉంటారన్నారు. సూర్యాపేట మున్సిపల్ చైర్మన్ గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన మొరిశెట్టి నివేదిత లక్షాది గార్లు ప్రజలకు అన్ని విధాలుగా అందుబాటులో ఉంటూ అభివృద్ధి సంక్షేమాన్ని ప్రజలందరికీ అందిస్తారని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా వీధివీధిలో ప్రజలు జననిరాజనాలు పలికారు. సూర్యాపేట మున్సిపాలిటీ హస్తగతం కావడం పట్ల ఆనందం వ్యక్తం చేస్తూ ఈ విజయం మాజీ మంత్రి దివంగత రాంరెడ్డి దామోదర్ రెడ్డిగారికి అంకితమంటూ నినాదాలు చేశారు. ఈ ఎన్నికల్లో టికెట్ దక్కని నాయకులకు కో ఆప్షన్, రాష్ట్ర స్థాయిలో డైరెక్టర్ పదవులను నియమించనున్నట్లు తెలిపారు. మున్సిపల్ ఫ్లోర్ లీడర్ గా కుమ్మరికుంట్ల వేణుగోపాల్ గారిని అధిష్టానం అనుమతితో ఖరారు చేసినట్లు డీసీసీ అధ్యక్షులు గుడిపాటి నర్సయ్య గారు ప్రకటన విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పెద్ద ఎత్తున తరలివచ్చారు.

# పేదలకు ఇచ్చిన జాగాల్లోనే ఇందిరమ్మ ఇళ్లు

### కాలనీ సమస్యలపై లక్ష్మారెడ్డి క్షేత్రస్థాయి పర్యటన
### బడంగ్ పేట 119 సర్వేనంబర్ పేదలకు కేఎల్ఆర్ భరోసా
### ఇందిరమ్మ ఇంటి లబ్దిదారుడితో మిఠాయిల పంపిణీ

**రాయల్ పోస్ట్ న్యూస్ ప్రతినిధి మహేశ్వరం ఫిబ్రవరి 16:**

కాంగ్రెస్ హయాంలో పేదలకు ఇచ్చిన జాగాల్లోనే ఇందిరమ్మ ఇళ్లు సైతం కట్టించి ఇస్తామని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్ఛార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి హామీ ఇచ్చారు.

కాలనీ సమస్యలు, బడంగ్ పేటలో 119 సర్వేనంబర్ లో స్థలాలు ఉన్న లబ్ధిదారులతో బస్తీబాట నిర్వహించారు.

ఈ సందర్భంగా కాలనీ సమస్యలు, పేదల ఇళ్లపై వచ్చిన సమస్యలను స్థానిక అధికారుల దృష్టికి తీసుకెళ్లారు



కేఎల్ఆర్

విద్యుత్, రోడ్లు, డ్రైనేజీ సమస్యలను పరిష్కరించేందుకు ప్రతీ కాలనీలను పరిశీలించాలని స్థానిక కాంగ్రెస్ నాయకులకు కిచ్చెన్నగారు సూచించారు.

నాదర్ గుల్ డివిజన్ లో అక్రమ నిర్మాణాలపై ఉక్కుపాదం మోపాలని జిహెచ్ఎంసి అధికారులను లక్ష్మారెడ్డి కోరారు.

ఈ కార్యక్రమంలో నాదర్ గుల్, బడంగ్ పేట, బాలాపూర్ డివిజన్ నాయకులు సహా మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ శ్రేణులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# “చంద్రయ్య, సుశీలమ్మ” గార్ల మృతి పట్ల తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేసిన సబితా ఇంద్రారెడ్డి..





**రాయల్ పోస్ట్ న్యూస్ మహేశ్వరం ఫిబ్రవరి 16/**

మహేశ్వరం మండలం పరిదిలోని సిరిగిరి పురం గ్రామ బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు వార్డు సబ్యులు బండ నరసింహ తండ్రి “కీర్తిశేషులు” బండ చంద్రయ్య మరియు గంగారం గ్రామ వాస్తవ్యురాలు “కీర్తిశేషులు” కల్వకోలు సుశీల గార్ల మరణ వార్త తెలుసుకున్న డిప్యూటీ ఫ్లోర్ లీడర్, మాజీ మంత్రి, మహేశ్వరం నియోజకవర్గం శాసన సభ్యురాలు పి.సబితా ఇంద్రారెడ్డి సిరిగిరి పురం మరియు గంగారం గ్రామాలు చేరుకొని “చంద్రయ్య, సుశీలమ్మ” గార్ల పార్థివదేహాలపై పూలమాలలు వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు..అలాగే ఇటీవల మరణించిన సిరిగిరి పురం గ్రామ వాసి “కీర్తిశేషులు” కాసుల యాదయ్య కుటుంబ సభ్యులను పరామర్శించారు.. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కృష్ణవేణి శీను మరియు ఉప సర్పంచ్ నాగరాణి మహేష్ మరియు వార్డు సభ్యులు పార్టీ సీనియర్ నాయకులు వారితోపాటు బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామ పెద్దలు తదితరులు ఉన్నారు..

రాయల్ పోస్ట్
సామాజిక, రాజకీయ తెలుగు దిన పత్రిక
మంగళవారం,ఫిబ్రవరి17,2026

# కాంగ్రెస్ పార్టీకి విధేయుడుగా సముద్రాల శ్రీనివాస్

**1989 నుండి ఇప్పటి వరకు కూడా కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతున్న సముద్రాల శ్రీనివాస్**
**ఏ పదవి లేనప్పటికీ ఒక సామాన్యమైన కార్యకర్తగా కాంగ్రెస్ పార్టీ జెండా ను మోస్తున్న శ్రీనివాస్**
**15వ డివిజన్ ఆకునూరి సుప్రియ గెలుపులో కీలక పాత్ర పోషించిన సముద్రాల శ్రీనివాస్**
**2007 లో స్నేహలత సంధ్యలత ఆశ్రమము వ్యవస్థాపకులు**
**ఎంతో మంది అనాథలకు ఆశ్రయం కల్పించి వారికి భోజనం,బట్టలు,ఆశ్రయం కల్పించి వారికి దేవుడు అయిన సముద్రాల శ్రీనివాస్**



రాయల్ పోస్ట్ న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం ఫిబ్రవరి 16/

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం నియోజకవర్గం రామవరం మున్సిపాలిటీ 15వ డివిజన్ వాస్తవ్యుడు కాంగ్రెస్ పార్టీ తన ఊపిరిగా కాంగ్రెస్ పార్టీ కి విధేయుడు అధికారం ఉన్న లేకున్న కన్న తల్లి లాంటి కాంగ్రెస్ ను ఏనాడు విడకుండా పార్టీకి కట్టుబడి గా ఉన్న మన సముద్రాల శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీలో గత 1989సం నుండి ఇప్పటి వరకు 2026 ప్రస్తుతం ఏ పార్టీ మారకుండా కూడా ఒక సామాన్యమైన కార్యకర్త గా ఉంటూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆదేశానుసారం ప్రతి ఒక్క కార్యక్రమములో పాల్గొని కాంగ్రెస్ పార్టీ జెండాను తన భుజాలపై మోస్తూ ముందుకు సాగుతున్నారు ఆనాటి నుండి కూడా కాంగ్రెస్ పార్టీ నుండి పోటీ చేసిన ఎమ్మెల్యే నుండి జడ్పీటీసీ ,ఎంపిటిసిసర్పంచు,వార్డు నంబర్స్ వరకు కూడా వారి గెలుపులో కీలక పాత్ర పోషించాడు సముద్రాల శ్రీను మొన్న జరిగిన కార్పొరేషన్ ఎన్నికల్లో 15వ వార్డు నుండి పోటీ చేసిన ఆకునూరి సుప్రియ గెలుపులో కీలకపాత్ర పోషించారూ,ఇప్పటి వరకు కూడా అధిష్టానం కి దిక్కరించకుండా శిరసావహిస్తూ ఉన్న వ్యక్తి, అదే విధంగా 2007వ సం లో స్నేహలత సంధ్యలత అనాధ ఆశ్రమము ప్రారంభించి ఇప్పటికీ ఎంతో మంది అనాథలకు ఆశ్రయం కల్పించి వారికి భోజనం బట్టలు అందిస్తూ వారికి దేవుడు అయ్యాడు మంచి సేవతాత్పరుడు,సౌమ్యుడు,నీతి నిజాయితీకి నిలువెత్తు నిదర్శనం అధిష్టానం ఇకనైనా సముద్రాల శ్రీనువాస్ నీ గుర్తించి తనకు ఒక మంచి పదవి ఇచ్చి గౌరవించాలని కాంగ్రెస్ నాయకులు ప్రస్తావిస్తున్నారు .... అదే విధంగా కాంగ్రెస్ పార్టీలో నీతి నిజాయితీగా ఉంటున్నాడు అని ఆనాడు అధికారంలో ఉన్న బి.ఆర్.యస్ ... సి.పి.ఐ పార్టీలు అనేక కేసులు పెట్టిన అదరకుండా పేదరకుండా కాంగ్రెస్ జెండాను వదలకుండా తన భుజాన మోసిన సముద్రాల శ్రీనివాస్

రాజకీయ ప్రశంశలు

1989వ సం నుండి కూడా 2026సం ప్రస్తుతం కూడా కాంగ్రెస్ పార్టీని నమ్ముకుని ఏ పార్టీ కూడా మారకుండా నీతి నిజాయితీగా ఉన్న లిసముద్రాల శ్రీనివాస్

2000సం లో మొట్ట మొదటి సారిగా జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో అప్పటి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గా పోటీ చేసిన పోతుల పద్మ గెలుపులో కీలక పాత్ర పోషించి అఖండ మెజారిటీతో గెలిపించిన లిసముద్రాల శ్రీనివాస్

2014వ సం లో వడ్ల కొండ సబితా గెలువులో ఆజ్యం పోసి గెలిపించిన ఘనత కూడా లిసముద్రాల శ్రీనివాస్ కి దక్కింది

2007వ సం లో స్నేహలత సంధ్యలత అనాధ ఆశ్రమము ప్రారంభించి అనేకమంది అనాథలకు ఆశ్రయం కల్పించి వారికి భోజనం బట్టలు అందిస్తూ వారికి దేవుడు అయ్యాడు కరోనా కాలంలో కూడా అనేకమంది నిరుపేదలకు నిత్యావసర సరుకులు పంపిణీ చేసిన లిసముద్రాల శ్రీనివాస్

# దేశానికి సత్యాన్వేషకులు కావాలి



"సత్యం ఎప్పటికైనా సత్యమే. మెజార్టీ ప్రజలు నమ్మటం లేదు కదా అని సత్యం తన స్వభావాన్ని మార్చుకోదు...నన్ను చంపితే నాకంటే మీరే ఎక్కువ బాధపడతారు..ఎందుకంటే భవిష్యత్తులో నేను చెప్పిన విషయం వాస్తవమని తెలుసుకుంటారు". అని చెప్పిన బ్రూనోని 1600 సంవత్సరం ఫిబ్రవరి 17న సజీవ దహనం చేశారు.రెండవ శతాబ్దంలో టాలమి చెప్పిన భూకేంద్ర సిద్ధాంతం సరికాదని, 16వ శతాబ్దంలో కోపర్నికస్ సూర్య కేంద్ర సిద్ధాంతాన్ని ప్రతిపాదించారు. దీనిని ప్రచారం చేసినందుకు ఆ రోజున పాలకులు...భూకేంద్ర సిద్ధాంతమే వాస్తవమని, సూర్య కేంద్ర సిద్ధాంతం తప్పు అని చెప్పాలని...అత్యంత కఠిన కారాగార శిక్ష విధించినా వాస్తవం ఎప్పుడు వాస్తవంగానే ఉంటుంది. సూర్యుడు చుట్టూ భూ గ్రహం తోపాటు మిగిలిన గ్రహాలు తిరుగు తున్నాయని, పగలు, రాత్రి, కాలాలు దీనివల్లే ఏర్పడతాయని నిరూపించాడు బ్రూనో. అయినా ఆ నాటి పాలకులు సూర్యకేంద్ర సిద్ధాంతాన్ని ప్రచారం చేసిన వారిని బహిరంగంగా సజీవ దహనం చేశారు. 39 సంవత్సరాల తర్వాత చేసింది తప్పు అని భావించిన ఇటలీ ప్రభుత్వం...ఎక్కడైతే బ్రూనోని సజీవ దహనం చేశారో అక్కడే స్మారక చిహ్నం ఏర్పాటు చేసింది.తమకు తెలియని కాలంలో మానవ సమాజంలో కొన్ని నమ్మకాలను విశ్వాసాలను ఏర్పరుచుకుని ఉండొచ్చు. కాలక్రమంలో పరిశీలన, ప్రయోగాల వల్ల ఆ నమ్మకాలు, విశ్వాసాలు తప్పని నిరూపితం అవుతాయి. రుజువైన సత్యాలను, ధర్మాలను సాంప్రదాయాల పేరుతో తిరస్కరించే శక్తులు అప్పుడు ఇప్పుడు ఉంటాయి. వాటిని ఎదుర్కొని నిరూపణ అయిన అంశాలు ముందుకు తీసుకు వెళ్ళగలిగితేనే సమాజం పురోగమిస్తుంది. లేకుంటే మధ్యాయుగాల అజ్ఞాన భావజాలంలోకి వెళ్లి పెత్తందారులే రాజ్యమేలే పరిస్థితులు ఉంటాయి.యువతకు ప్రశ్నించడం నేర్పుతున్నాడని సోక్రటీస్‌కి విషమిచ్చి చంపారు. గణిత పరిశోధనలు ఆపలేదని ఆర్కిమెడిస్‌ను చంపారు. సూర్యకేంద్ర సిద్ధాంతాన్ని అంగీకరించినందుకు గెలీలియోని జైల్లోనే చనిపోయేట్లు చేశారు. పరిణామక్రమ సిద్ధాంతాన్ని ప్రతిపాదించి దానిని వాస్తవం అని చెప్పినందుకు డార్విన్‌ని జైలు పాలు చేసి అవమానానికి గురి చేశారు. భౌతిక శక్తులు తప్ప మరే అతీత శక్తులు లేవని చెప్పిన భారతీయ మొట్టమొదటి భౌతిక వాదులు చార్వాకులను భౌతికంగా సంహరించారు. సతీసహగమన ఆచారాన్ని వ్యతిరేకించిన రాజా రామ్మోహన్‌రారుకి అవమానాలు తప్పలేదు. మూఢనమ్మకాలకు వ్యతిరేకంగా ఉద్యమించిన కందుకూరి, గురజాడ లకు ఎదురు దాడి తప్పలేదు. స్త్రీ విద్య కోసం మూఢనమ్మకాలకు వ్యతిరేకంగా మొట్టమొదటిగా ఘర్షణపడిన జ్యోతిబా పూలే, సావిత్రీబాయి పూలేకి అవమానాలు తప్పలేదు. కుల వివక్షతను ప్రశ్నించిన డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ పెరియార్ రామస్వామి, నారాయణగురు లను ఎన్నో ఇబ్బందులకు, అవమానాలకు గురిజేశారు.పేరులో కులాన్ని తొలగించుకుని సమ సమాజం కోసం జీవితాంతం పని చేసిన పుచ్చలపల్లి సుందరయ్య లాంటి వారు అవరోధాలను ఎదుర్కొన్నారు. స్వాతంత్ర్యోద్యమంలో ప్రాణ త్యాగం చేసిన భగత్ సింగ్ నుంచి తెలంగాణ సాయుధ పోరాటంలో బందూకు పట్టిన చాకలి ఐలమ్మ వరకు, అహింసా సిద్ధాంతం అమలుచేసిన మహాత్మా గాంధీ నుండి అడవి పుత్రుల హక్కుల కోసం పని చేసిన అల్లూరి వరకు హింసించారు. భౌతికంగా చంపారు. వేమన, గుర్రం జాషువా లాంటి వారిని ఇబ్బందులకు గురిచేశారు. ఏ సమాజంలోనైనా, ఏ కాలంలోనైనా అభ్యుదయ భావజాలం సమాజ పురోగమనానికి దోహదపడే భావాలను అణగదొక్కటం కోసం పాలక వర్గాలు నిరంతరం ప్రయత్నం చేస్తూనే ఉన్నాయి.అభ్యుదయ భావజాలం వాస్తవమని తర్వాత కాలంలో ఆ అంశాలను వ్యతిరేకించిన వాళ్ళు సైతం అమలు చేయాల్సిన పరిస్థితులు, ఆచరించాల్సిన సందర్భాలే ఉన్నాయనేది మనం గమనించాలి. సత్యాలు చెప్పారని, ప్రచారం చేశారని ప్రస్తుత కాలంలో కూడా నరేంద్ర దబోల్కర్, గోవింద పన్సారే, కల్బుర్గి లాంటి వారిని దారుణంగా చంపారు. కాలం ఏదైనా అశాస్త్రీయ భావజాలం తప్పని చెప్పిన వారిని హింసించటమేగాక, ప్రాణాలు తీయడానికి కూడా తెగబడుతున్నారు. అయితే మనుషుల్ని భౌతికంగా చంపొచ్చుగాని, వారి అభ్యుదయ భావజాలాన్ని లేకుండా చేయడం ఎవరి తరం కాదు.సత్యం చెప్పే వారి సంఖ్య పెరగాలి. నిజాన్ని నిర్భయంగా చెప్పే తరం తయారు కావాలి. ప్రశ్నించే గొంతుకుల సంఖ్య పెరగాలి. తప్పును తప్పని చెప్పి అశాస్త్రీయతను తూలనాడి శాస్త్రీయత వైపు ప్రజలను, అభ్యుదయం వైపు సమాజాన్ని తీసుకువెళ్లే మానవత్వం వున్న నాయకత్వం కావాలి. కోపర్నికస్, బ్రూనో, మార్క్స్, బుద్ధుడు, ఆర్యభట్ట, స్వామి వివేకానంద, జ్యోతిరావు, సావిత్రి పూలే, అంబేద్కర్ లాంటి సత్య శోధకులు, చార్వాకులు లాంటి ప్రశ్నించే ఆచరణాత్మక అభ్యుదయ వాదులు కావాలి. భారత రాజ్యాంగ ధర్మం అమలుచేసే పాలకులు కావాలి. పాఠశాలలోనే సత్యాన్వేషకులు తయారయ్యే బాధ్యతను ఉపాధ్యాయులు తీసుకోవాలి. వేమన శతకాలు, గుర్రం జాషువా పద్యాలు, సుమతీ శతకాలు, కందుకూరి, గురజాడ వెలుగు బాటలు కావాలి. సోక్రటీస్ చెప్పినట్లు "ప్రపంచాన్ని ప్రశ్నించడం ద్వారానే నేర్చుకుంటారు. ...పరిశోధనల పట్ల జిజ్ఞాస నూతన ఆవిష్కరణలకు దోహదపడుతుంది". రక్త ప్రసరణకు ఆక్సిజన్ ఎంత అవసరమో...జీవ మనుగడకు, సామాజిక మార్పు కోసం సత్యాన్వేషకులు అంత అవసరం

# నన్ను కెలికారు.. ఇక కాచుకోండి !

**కరీంనగర్ నుంచే కాంగ్రెస్ పతనం**
**6 గ్యారంటీలను అమలు చేసేదాకా వదలం**
**సీఎం మొదలుపెట్టిన ఆటకు ముగింపునిస్తా**
**కరీంనగర్ కార్పొరేషన్‌కు రాష్ట్ర ప్రభుత్వం నిధులివ్వాల్సిందే**
**కేంద్రమంత్రి బండి సంజయ్**

కరీంనగర్, ఫిబ్రవరి 16



కరీంనగర్ నుంచే కాంగ్రెస్ పత నం మొదలైందని, 6 గ్యారంటీలను అమ లు చేసేదాకా వదలబోమని కేంద్రమంత్రి బండి సంజయ్ హెచ్చరించారు. సోమవారం కరీంనగర్‌లో మున్సిపల్ కార్పొరేష న్ మేయర్, డిప్యూటీ మేయర్ ఎన్నిక అనంతరం మేయర్ కొలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ సునీల్ రావు, బీజేపీ కార్పొరేటర్లతో కలిసి బండి సంజయ్ మీడియాతో మాట్లాడారు.కరీంనగర్ కార్పొరే షన్‌లో బీజేపీ గెలిచినా రాష్ట్ర ప్రభుత్వం నిధులివ్వాల్సిందేనని అన్నారు. కార్పొరేషన్‌లో బీజేపీ విజయం సాధించిందని.. ని ధుల మంజూరు విషయంలో రాష్ట్ర ప్రభు త్వం నిర్లక్ష్యం చేస్తే సహించేది లేదని ఆయ న హెచ్చరించారు. కేంద్రం నుంచి తాను నిధులు తెచ్చి అభివృద్ధి చేస్తానని చెప్పారు. 'సీఎం రేవంత్‌రెడ్డి గారు.. మెజారిటీ సీట్లను సాధించిన బీజేపీకి మేయర్, డిప్యూటీ మేయర్ పదవి దక్కకుండా మంత్రులు, బీఆర్ఎస్, ఎంఐఎంతో కలిసి మీరు చేయ ని కుట్రలు లేవు. అయినా నా రాజకీయం ముందు, బీజేపీ సైనికుల పోరాట పటిమ ముందు మీ కుట్రలన్నీ పటాపంచలైనయ్.అధికారం చేతిలో ఉంది కదా అని బీజేపీ 30 సీట్లు సాధించినా, ఇండిపెండెంట్లు మావైపు ఉన్నా మమ్మల్ని ఓడించేందుకు కుట్రలు జరిగాయి. క్రికెట్‌లో ఇండియాపై పాకిస్తాన్ ఘన విజయం సాధించినట్లుగానే, కరీంనగర్ మున్సిపల్ ఎన్నికల కబడ్డీ ఆటలో మీ అందరినీ ఓడించి బీజేపీ కప్ గెలుచుకుంది. ఈ వేదికగా ఇప్పుడు చెపుతున్నా మీరు అనవసరంగా, అప్రజా స్వామికంగా నన్ను కెలికి ఆట మొదలుపెట్టారు.ఇక మీ ఆటకు నేను ముగింపు ఇస్తా. యుద్ధం ఇప్పుడే మొదలైంది. అంతి మ విజయం కూడా మాదే' అని బండి సంజయ్ వ్యాఖ్యానించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్, ఎంఐఎం పార్టీలన్నీ ఒక్కటి కావ డానికి కారణమేంటని ప్రశ్నించారు. మీ చీకటి ఒప్పందాలేమిటని ప్రశ్నించారు. కరీంనగర్ కార్పొరేషన్‌పై కాషాయ జెండా ను ఎగరేయాలని ఎన్నో ఏళ్లుగా కల కన్నామని, ప్రజలంతా ఎదురు చూశారని, ఆ కల సాకారమైనందుకు సంతోషంగా ఉన్నదన్నారు.కాంగ్రెస్ 6 గ్యారంటీలను అమ లు చేసేదాకా మెడలు వంచుతామన్నారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పతనానికి ముగింపు పలుకుతామని, అందుకు కరీంనగరే వేదిక కాబోతోందన్నారు. గత రెండ్రోజులుగా కాంగ్రెస్, బీఆర్ఎస్, ఎంఐఎం కుట్రలను చూసి మేం భయపడలేదని, కనీస వ్యూహం, ఎత్తుగడలకు లేకుండా వ్యవహరించిన తీరును చూసి తామంతా నవ్వు కున్నామన్నారు.కరీంనగర్ మేయర్ ఎన్ని క విషయంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు, జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్ పూర్తిగా సహకరించారని, వారికి ధన్యవాదాలు తెలిపారు. కేంద్ర హోంమంత్రి అమిత్ షా సహకారం మరువలేనిదన్నారు. వీరితోపాటు కిషన్‌రెడ్డి, డాక్టర్ లక్ష్మణ్, డీకే అరుణసహా బీజేపీ ఎంపీలు, ఎమ్మెల్సీలు ఎంతో సహకారం అందించారని తెలిపారు.

# విశాఖలో అట్టహాసంగా అంతర్జాతీయ నౌకాదళ ఉత్సవాలు

**విశాఖలో ఘనంగా ప్రారంభమైన ×ఖీ=-2026**
**50 దేశాలు, 70 యుద్ధనౌకలతో మెగా వేడుకలు**
**పది రోజుల పాటు కొనసాగనున్న వేడుకలు**
**18న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము రాక**

భారత నౌకాదళం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించే 'అంతర్జాతీయ నౌకాదళ సమీక్ష' (×ఖీ=-2026) నిన్న విశాఖపట్నంలో ఘనంగా ప్రారంభమైంది. మన దేశంలో మూడోసారి జరుగుతున్న ఈ మెగా ఈవెంట్‌కు విశాఖపట్నం రెండోసారి వేదిక అయింది. 2016లో జరిగిన ×ఖీ= తర్వాత మరోసారి 2026లోనూ విశాఖనే ఎంపిక చేయడం ద్వారా నగర ప్రాధాన్యతను భారత నౌకాదళం మరోసారి చాటిచెప్పింది. ఈ వేడుకలు ఫిబ్రవరి 25 వరకు పది రోజుల పాటు కొనసాగనున్నాయి. ఈ కార్యక్రమాల్లో సుమారు 50 దేశాల నుంచి 4,000 మంది అతిథులు, 70కి పైగా అత్యాధునిక యుద్ధనౌకలు పాల్గొంటున్నట్లు అధికారులు తెలిపారు. ఈ పది రోజులు విశాఖ నగరం నేవీ సిబ్బంది సందడి, యుద్ధనౌకల వెలుగులతో ప్రత్యేక ఆకర్షణగా నిలవనుంది. ఈసారి ఉత్సవాలు కేవలం ×ఖీ=కే పరిమితం కాకుండా మూడు ప్రధాన కార్యక్రమాల సమాహారంగా నిర్వహిస్తున్నారు. ×ఖీ=తో పాటు ప్రతి రెండేళ్లకోసారి జరిగే 'మిలాన్' మల్టీలాటరల్ నేవల్ ఎక్సర్‌సైజెస్, అలాగే ఇండియన్ ఓషన్ నేవల్ సింపోజియం (ఐఓఎన్ఎస్) కార్యక్రమాలు కూడా విశాఖలోనే జరగనున్నాయి. దీంతో హిందూ మహాసముద్ర పరీవాహక దేశాలు, ప్రపంచవ్యాప్తంగా ఉన్న మిత్రదేశాలతో సముద్ర భద్రత, పరస్పర సహకారం అంశాలపై కీలక చర్చలు జరగనున్నాయి. నిన్న సాయంత్రం 'మిలాన్' పేరుతో ప్రత్యేక గ్రామాన్ని ప్రారంభించడం ద్వారా ఈ ఉత్సవాలకు అంకురార్పణ చేశారు. ఈ గ్రామంలో భారతదేశంలోని అన్ని రాష్ట్రాల సంస్కృతీ సంప్రదాయాలను ప్రతిబింబించేలా స్టాల్స్ ఏర్పాటు చేయగా.. విదేశీ అతిథులకు ఇది 'మినీ ఇండియా'గా కనిపిస్తోంది.

రాయల్ పోస్ట్
సామాజిక, రాజకీయ తెలుగు దిన పత్రిక
మంగళవారం,ఫిబ్రవరి17,2026

# మున్సిపల్ పరోక్ష ఎన్నికల దృష్ట్యా జిల్లాలో పటిష్ట బందోబస్తు

**నిర్మల్ జిల్లా పరిధిలో 163 బిఎన్ఎస్ఎస్ (సెక్షన్ 144) అమలు**

**నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు - జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల**




ఫిబ్రవరి 16 (నిర్మల్ జిల్లా ప్రతినిధి సోమవారము రోజున జరగనున్న నిర్మల్, భైంసా, ఖానాపూర్ మున్సిపల్ చైర్మన్, వైస్‌చైర్మన్ పరోక్ష ఎన్నికల సందర్భంగా నిర్మల్ జిల్లా లోని మూడు మున్సిపాలిటీల పరిధిలో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశామని జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల తెలియజేశారు. ఎన్నికలు ప్రశాంతంగా, చట్టబద్ధంగా నిర్వహించేందుకు జిల్లా వ్యాప్తంగా పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేశామని తెలిపారు.ఈ నేపథ్యంలో జిల్లా పరిధిలో 163 బిఎన్ఎస్ఎస్ (గతంలో సెక్షన్ 144) ఉత్తర్వులు అమలు చేస్తున్నట్లు జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ ఉత్తర్వులు అమల్లో ఉన్న సమయంలో ముగ్గురు లేదా అంతకంటే ఎక్కువ మంది వ్యక్తులు గుమిగూడటంపై నిషేధం, ముందస్తు అనుమతులు లేకుండా ర్యాలీలు, ఊరేగింపులు, సమావేశాలు నిర్వహించరాదు. అంతేకాకుండా డీజే లు,మైకులు, బాణాసంచా వంటి శబ్ద కాలుష్యానికి కారణమయ్యే కార్యక్రమాలు నిషేధం.

ఎన్నికల ప్రక్రియకు భంగం కలిగించే ఎటువంటి చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని, అలాంటి వారిపై చట్ట పరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మున్సిపల్ పరోక్ష ఎన్నికలు ప్రశాంతంగా ముగిసేందుకు ప్రజలు, ప్రజా ప్రతినిధులు పోలీసు యంత్రాంగానికి సహకరించాలని జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల తెలియజేశారు.

# వేసవిలో నీటి ఎద్దడి లేకుండా ముందస్తు చర్యలు చేపట్టాలి!!



**- కామన్ పల్లి సర్పంచ్ - పేరం శ్రీనివాస్**

జన్నారం,ఫిబ్రవరి 16న్యూస్)ముంచుకొస్తున్న వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని,గ్రామంలో తాగునీటి ఎద్దడి కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని కామన్ పల్లి సర్పంచ్ పేరం శ్రీనివాస్ అన్నారు.సోమవారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఆయన ఆధ్వర్యంలో ప్రత్యేక గ్రామసభ నిర్వహించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ..గ్రామస్తులకు వేసవిలో ఎదురయ్యే సమస్యల పరిష్కారంపై కీలక సూచనలు చేశారు.సభలో చర్చించిన ప్రధాన అంశాలు ఇవే

**తాగునీటి సరఫరా:**

గ్రామంలోని అన్ని వార్డులకు తాగునీరు సక్రమంగా అందేలా చూడాలని,పైప్‌లైన్ లీకేజీలు ఉంటే వెంటనే మరమ్మతులు చేయించాలని అధికారులను ఆదేశించారు.

**ఉపాధి హామీ కూలీల రక్షణ:**

ఎండల తీవ్రత దృష్ట్యా ఉపాధి హామీ పనులకు వెళ్లే కూలీలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని,పని ప్రదేశాల్లో నీడ సౌకర్యం మరియు ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని సూచించారు.

**పారిశుద్ధ్యం:**

నీటి నిల్వలు ఉన్న చోట దోమలు చేరకుండా బ్లీచింగ్ పౌడర్ చల్లడం మరియు గ్రామస్థుల సమస్యలను అడిగి తెలుసుకున్న సర్పంచ్,ఏవైనా నీటి సమస్యలు ఉంటే వెంటనే తన దృష్టికి లేదా పంచాయతీ కార్యదర్శి దృష్టికి తీసుకురావలని కోరారు.ప్రజలందరికీ వేసవిలో నీటి కష్టాలు కలగకుండా తమ పాలకవర్గం అప్రమత్తంగా ఉంటుందని ఆయన హామీ ఇచ్చారు.

**అప్రమత్తంగా ఉండాలి:**

తీవ్రమైన ఎండలు ఉన్న సమయంలో గ్రామస్తులు అనవసరంగా బయటకు రావద్దని,ముఖ్యంగా వృద్ధులు,చిన్న పిల్లల విషయంలో జాగ్రత్త వహించాలని సర్పంచ్ కోరారు.ఏవైనా అత్యవసర ఆరోగ్య సమస్యలు తలెత్తితే వెంటనే స్థానిక ఆరోగ్య కేంద్రానికి సంప్రదించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ తేజావత్ భరత్ నాయక్,పంచాయతీ కార్యదర్శి కరుణ,వార్డు సభ్యులు,గ్రామ పెద్దలు మరియు గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆదిలాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ గా ఇండిపెండెంట్ అభ్యర్థి అనూష బండారి ఎన్నిక.



గుడిహత్నూర్, ఫిబ్రవరి 16 2026 (ఆదిలాబాద్ మున్సిపల్ చైర్మన్ గా ఇండిపెండెంట్ అభ్యర్థిని... అనూష బండారి ఎన్నికయ్యారు. కాంగ్రెస్, బిఆర్ఎస్ ఎంఐఎం, ఇండిపెండెంట్ లు మొత్తం 27 కౌన్సిల్ మెంబర్లు ఓటు హక్కు వినియోగించి..45 వ వార్డు కౌన్సిలర్ అనూష ను మున్సిపల్ చైర్మన్ గా ఎన్నుకున్నారు. దీంతో అదిలాబాద్ మున్సిపల్ చైర్మన్ ఉత్కంఠకు తెర వీడింది. మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ 21/కాంగ్రెస్ 11 వార్డులలో విజయం సాధించగా... అధికార కాంగ్రెస్ పార్టీ.. తమ పార్టీ నుండి గెలిచిన వార్డు సభ్యులు 11 మంది తో కలిసి , ఎంఐఎం 6 గురు, స్వతంత్ర అభ్యర్థులు 4 గురు, బి.ఆర్.ఎస్.నుండి గెలిచిన 6 గురు వార్డు సభ్యులు స్వతంత్ర అభ్యర్థి అయిన బండారి అనూష కు మద్దతు ఇవ్వడంతో...ఆమె మున్సిపల్ చైర్మన్ గా ఎన్నికయ్యారు.. వైస్ చైర్మన్ గా ఏఐఎంఐఎం పార్టీ నుండి గెలిచిన వార్డు కౌన్సిలర్ మొహమ్మద్ రోహిత్ ఎన్నికయ్యారు.

# రాష్ట్రపతి నిలయం లో నటరాజ కళాక్షేత్రం విద్యార్థుల వైభవోపేత కూచిపూడి నృత్య ప్రదర్శన



జన్నారం,ఫిబ్రవరి 16,హైదరాబాద్ నగరంలోని ప్రసిద్ధి గాంచిన రాష్ట్రపతి నిలయం కళ సంధ్య ప్రాంగణంలో నిర్వహించిన సాంస్కృతిక మహోత్సవం కళా వైభవంతో కళకళలాడింది.ఈ గౌరవనీయమైన వేదికపై నాటరాజ కళాక్షేత్రం జన్నారం,లక్షెట్టిపేట శాఖలకు చెందిన విద్యార్థులు తమ అద్భుతమైన కూచిపూడి నృత్య ప్రదర్శనతో సభలోని ప్రతి ఒక్కరినీ మంత్ర ముగ్ధులను చేశారు.భారతీయ సాంప్రదాయ నృత్యరూపాలలో ప్రత్యేక స్థానం కలిగిన కూచిపూడిని విద్యార్థులు ఎంతో నైపుణ్యంతో,భక్తి భావంతో ఆవిష్కరించారు.గురువు నర్మద కృషి,శిక్షణ,మార్గనిర్దేశంతో విద్యార్థులు ప్రతి

అ డ ు ం గ ు ం ల ు న ా

క్రమశిక్షణ,లయం,తాళసమన్వయం,భావవ్యక్తీకరణలను సమర్థంగా ప్రతిబింబించారు.వారి ముద్రాభినయాలు,నేత్రాభినయాలు,హస్తముద్రలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి.ప్రతి నృత్యాంశం భారతీయ సంస్కృతి,సంప్రదాయం,ఆధ్యాత్మికతలను ప్రతిఫలించేలా సున్నితంగా రూపుదిద్దుకుంది.వేదికపై విద్యార్థుల ఆత్మవిశ్వాసం,సమన్వయం,శ్రద్ధ ప్రత్యేకంగా మెరిసాయి.సంగీతానికి అనుగుణంగా వారు చేసిన నృత్య కదలికలు సభలో కళాత్మక వాతావరణాన్ని సృష్టించాయి.సభకు హాజరైన ప్రముఖులు,కళాభిమానులు విద్యార్థుల ప్రతిభను ప్రశంసిస్తూ అభినందనలు తెలిపారు.రాష్ట్రపతి నిలయం వంటి అత్యంత గౌరవనీయమైన ప్రదేశంలో ప్రదర్శన ఇవ్వడం తమకు ఎంతో గర్వకారణమని,ఇది విద్యార్థుల కృషికి లభించిన గొప్ప గుర్తింపని గురువర్యులు నర్మద ఆనందం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా డాన్స్ మాస్టర్ నర్మదా గౌడ్ మాట్లాడుతూ..ఈ ప్రదర్శన నాటరాజ కళాక్షేత్రం యొక్క కళా ప్రస్థానానికి మరొక విశిష్ట ఘట్టంగా నిలిచింది.గురువు,శిష్యుల సమిష్టి కృషి ఫలితంగా ఈ నృత్య ప్రదర్శన సాంస్కృతిక వేదికపై చిరస్మరణీయంగా నిలిచిపోనుంది అని అన్నారు.

# భైంసా మున్సిపాలిటీలో చైర్మన్--వైస్ చైర్మన్ ఎన్నికలకు జిల్లా ఎస్పీ ప్రత్యక్ష పర్యవేక్షణ



**రాజ్యాంగబద్ధ ప్రక్రియకు కట్టుదిట్టమైన పోలీస్ భద్రత**

**జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఐపీఎస్**

ఫిబ్రవరి 16 (నిర్మల్ జిల్లా ప్రతినిధి మూడు మున్సిపాలిటీలో సోమవారం రోజున ప్రమాణస్వీకారాలు, చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఐపీఎస్ భైంసా మున్సిపాలిటీ కార్యాలయాన్ని సందర్శించి భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు.

ఈ క్రమంలో గెలుపొందిన వారందరూ ఈరోజు ప్రమాణస్వీకారం చేయనుండగా, అనంతరం చైర్మన్ మరియు వైస్ చైర్మన్ ఎన్నిక ప్రక్రియ తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల ప్రకారం నిర్వహించబడనుంది.

ఈ పక్రియలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీస్ శాఖ పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేసింది. ఎన్నికల ప్రక్రియ పూర్తిగా పారదర్శకంగా, ప్రశాంతంగా సాగేందుకు అవసరమైన అన్ని భద్రతా చర్యలు అమలు చేయబడ్డాయి.

ఇదే విధంగా జిల్లాలోని ఇతర మున్సిపాలిటీలలో కూడా ప్రత్యేక పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఐపీఎస్ తెలిపారు.

ప్రజలు ప్రలోభాలకు లోనుకాకుండా రాజ్యాంగబద్ధంగా తమ ఓటు హక్కును వినియోగించినట్లే, అభ్యర్థులు కూడా ఎలాంటి ఒత్తిళ్లకు లోనుకాకుండా స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు అవసరమైన సదుపాయాలు కల్పించినట్లు జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఐపీఎస్ స్పష్టం చేశారు.

మున్సిపల్ చైర్మన్--వైస్ చైర్మన్ ఎన్నిక ప్రక్రియ ప్రశాంతంగా, విజయవంతంగా పూర్తయ్యేలా పోలీస్ శాఖ అప్రమత్తంగా పనిచేస్తుందని తెలిపారు.

# పేద విద్యార్థులపై ఆర్థిక భారం

**ఎక్కడ లేని మహాత్మ జ్యోతి పూలే గురుకుల రూల్స్ ఇచ్చోడ లో**



ఇచ్చోడ ఫిబ్రవరిఅదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండల కేంద్రంలోని ప్రిన్సిపాల్ ను తక్షణమే విధుల నుంచి తొలగించాలి టీజీ పీవీ తెలంగాణ విద్యార్థి పరిషత్ రాష్ట్ర ఆర్గనైజర్ సెక్రెటరీ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షులు కొట్టూరి ప్రవీణ్ కుమార్ఎక్కడా లేని విధంగా గురుకుల పాఠశాలలో విద్యార్థులపై అన్యాయమైన, మానవత్వం లేని నిబంధనలను అమలు చేస్తూ పేద విద్యార్థులు, వారి తల్లిదండ్రులను తీవ్ర మానసిక క్షోభకు గురిచేస్తున్నారని తెలంగాణ విద్యార్థి పరిషత్ (టీజీ పివి) తీవ్రంగా ఖండిస్తోంది. పిల్లలు కొద్దిగా ఆలస్యంగా వస్తే బలవంతంగా రూ.100 ఫైన్ విధించి వసూలు చేయడం, ఉమ్మడి అదిలాబాద్ జిల్లాలో మీ తనిఖీలు ఏక్కడ పోయాయి అదిలాబాద్ జిల్లా కేంద్రంగా ఉండాల్సిన మీరు ఎక్కడ ఉంటున్నారు మీకు చేతకాకపోతే రాజీనామా చేయండి ఎవరైనా నిరుద్యోగులకు ఇవ్వచ్చు అలవెన్స్ దొంగ బిల్లులు పెట్టుకొని ప్రభుత్వానికి చెడ్డ పేరు తెస్తున్న ఆర్ సిఓ ను కూడా విధులు నుంచి తొలగించాలి.ఫేర్‌వెల్ పార్టీ పేరుతో 9వ తరగతి, ఇంటర్ ఫస్ట్ ఇయర్ విద్యార్థుల నుంచి 1000 డబ్బులు వసూలు చేసినట్లు సమాచారం, తల్లిదండ్రులతో మాట్లాడితే “మీ ఇష్టం ఇస్తే ఇవ్వండి, బలవంతం లేదు” అని చెప్పి, పిల్లలతో మాత్రం “ఎలా అయినా డబ్బులు తెచ్చి పంపించండి” అంటూ ఒత్తిడి తెస్తున్నారని బాధిత తల్లిదండ్రులు చెబుతున్నారు.ఇప్పటికే చాలా మంది తల్లిదండ్రులు కూలీ పనులు చేసుకుంటూ కుటుంబాన్ని గడుపుతున్న పరిస్థితిలో, ఈ విధమైన డబ్బుల వసూళ్లు పిల్లల భవిష్యత్తును దెబ్బతీస్తున్నాయి. చదువుపై దృష్టి పెట్టాల్సిన విద్యార్థులు భయం, అవమానం, మానసిక ఒత్తిడికి గురవుతున్నారు.అర్హత లేని ఫేక్ సర్టిఫికెట్లతో పనిచేస్తున్న కొంతమంది టీచర్ల కారణంగానే ఇలాంటి ఘటనలు జరుగుతున్నాయని టీజీవిపి అభిప్రాయం వ్యక్తం చేస్తోంది. వెంటనే అలాంటి టీచర్లను తొలగించి, అనుభవం కలిగిన, వెల్ క్వాలిఫైడ్ టీచర్లను నియమించాలి అని డిమాండ్ చేస్తోంది.ఈ విషయంపై విద్యార్థి ఉద్యమంలో సుదీర్ఘ అనుభవం ఉన్న నాయకత్వం తక్షణమే చొరవ తీసుకొని ప్రెస్ మీట్ నిర్వహించి, పేద విద్యార్థుల పక్షాన నిలబడి స్పష్టమైన చర్యలు ప్రకటించాలని టీజీవిపి కోరుతోంది.ఇది చిన్న విషయం కాదు -- విద్యార్థుల భవిష్యత్తుతో ఆడుకునే వ్యవహారం.ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకొని పూర్తి స్థాయి విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలని టీజీ విపి డిమాండ్ చేస్తోంది. ఈ కార్యక్రమంలో అదిలాబాద్ నియోజకవర్గ కన్వీనర్ సతీష్ నిర్మల్ నియోజకవర్గ కన్వీనర్ గణేష్ ఖానాపూర్ నియోజకవర్గ ప్రభాస్ బోథ్ ఇన్చార్జి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# భైంసా పురపాలక సంఘం చైర్మన్‌గా తుమ్మోలదత్తు ప్రమాణ స్వీకారం






ఫిబ్రవరి 16 (నిర్మల్ జిల్లా ప్రతినిధి)భైంసా ఫిబ్రవరి16: భైంసా పురపాలక సంఘం చైర్మన్‌గా మన బీసీ బిడ్డ తుమ్మోలదత్తు నేడు ప్రమాణ స్వీకారం చేస్తున్నారు. ఈ శుభ సందర్భంగా బీసీ సంఘాల తరఫున హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తున్నాం.తుమ్మోలదత్తు గెలుపుతో భైంసా పురపాలక సంఘంలో కొత్త శక్తి వచ్చిందని, పట్టణ అభివృద్ధికి కృషి చేస్తారని ఆశిస్తున్నాం. ఈ సందర్భంగా పాతర్ల నరేష్ ముదిరాజ్, వార్డ్ మెంబెర్ దేగాం, 166 బిజెపి బూత్ అధ్యక్షులు, సనాతన ధర్మ శక్తి మండలం అధ్యక్షులు తుమ్మోలదత్తుకు శుభాకాంక్షలు తెలిపారు.

**మహిషా నగరంలో భారతీయ జనతా పార్టీ ర్యాలీ**

**ఫిబ్రవరి 16( నిర్మల్ జిల్లా ప్రతినిధి నిజం చెపుతాం)**

మహిషా నగరంలో భారతీయ జనతా పార్టీ ర్యాలీ జరుగుతోంది. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు మహిషా మాయి అశిస్సులతో, కొండ గట్టు అంజన్న దివేనలతో నగరంలో రక్షస పాలన నుండి విముక్తి కోసం సామూహిక ప్రార్థనలు చేస్తున్నారు. భారతీయ జనతా పార్టీ నాయకులు, కార్యకర్తలు మహిషా నగరంలో పాదయాత్ర చేస్తూ, ప్రజలకు పార్టీ విధానాలను వివరిస్తున్నారు. ఈ సందర్భంగా పార్టీ అధ్యక్షులు మాట్లాడుతూ, మహిషా నగరంలో రక్షస పాలన నుండి విముక్తి కోసం పార్టీ కట్టుబడి ఉందని, ప్రజల ఆశలు, ఆకాంక్షలను నెరవేర్చేందుకు పార్టీ కృషి చేస్తుందని తెలిపారు.మహిషా నగరంలో భారతీయ జనతా పార్టీ ర్యాలీ జరుగుతోంది. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు మహిషా మాయి అశిస్సులతో, కొండ గట్టు అంజన్న దివేనలతో నగరంలో రక్షస పాలన నుండి విముక్తి కోసం సామూహిక ప్రార్థనలు చేస్తున్నారు.


# వాంకుడోత్ కృష్ణ నాయక్ ఇంటి ఆవరణలో ఘనంగా సేవాలాల్ 287వ జయంతి వేడుకలు...

భద్రాచలం ఫిబ్రవరి 16 భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:గిరిజన ఆరాధ్య దైవం సంత్ శ్రీ శ్రీ శ్రీ సద్గురు సంత్ సేవాలాల్ మహారాజ్ 287 వ జయంతి వేడుకలను భద్రాచలం ప్రభుత్వ ఏరియా హాస్పటల్ రిటైర్డ్ ఆర్ జె డి ప్రిన్సిపల్ వాంకుడోత్ కృష్ణ నాయక్ సతీమణి రజనీకుమారి ఇంటి ఆవరణ నందు భోగ్ బండారో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రిటైర్డ్ ఆర్ జె డి ప్రిన్సిపల్ వాంకుడోత్ కృష్ణ నాయక్ మాట్లాడుతూ సేవాలాల్ మహారాజ్ బంజారాలను ఐక్యం చేయడం కోసం ప్రతి తండాను వారి అభివృద్ధి కోసం వారు స్వతహాగా స్వయం కృషితో ఎదగాలని తద్వారా అనే నినాదంతో ఆనాటి కాలంలో ఎంతో కృషి చేశారన్నారు. అదేవిధంగా బ్రిటిష్ కాలం లో కూడా మతమార్పిడిని వ్యతిరేకించిన మహానీయుడు సేవాలాల్ మహారాజ్ అని కొనియాడారు. సేవాలాల్ మహారాజ్ 18వ శతాబ్దాని కి చెందిన గొప్ప ఆధ్యాత్మిక గురువు, సంఘ సంస్కర్త. ఆయనను బంజారాలు (లంబాడీలు) తమ ఇష్టదైవంగా పూజిస్తారు. ఆయన ఫిబ్రవరి 15, 1739 న అనంతపురం జిల్లాలోని గొత్తి సమీపంలోని సేవాగఢ్ (రామచంద్రపురం)లో జన్మించారు. అహింస, శాంతి, మరియు మానవత్వాన్ని ఆయన బోధించారు. ముఖ్యంగా మూఢనమ్మకాలను విడనాడాలని, పర్యావరణాన్ని ప్రేమించాలని మరియు మహిళలను గౌరవించాలని ఆయన పిలుపునిచ్చారు. సేవాలాల్ జయంతిని రాష్ట్ర పండుగగా గుర్తించి సెలవు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో బంజారా సంఘం నాయకులు బన్సీలాల్ హెల్త్ డిపార్ట్మెంట్, భూక్యా రంగ, రిటైర్డ్ ప్రిన్సిపాల్ తిప్పన్న సిద్ధులు, భూక్యా రంజిత్ నాయక్ , మదర్, హెచ్ఎం భాష , జూనియర్ కాలేజ్ లెక్చరర్ మాన్సింగ్, మోతిలాల్ స్కూల్ అసిస్టెంట్, ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపాల్ జాన్ మిల్టన్, అసిస్టెంట్ ప్రొఫెసర్ శ్రీనివాస్, లైబ్రరియన్ గరుడాచలం, హెచ్ఎం మదార్ నాయక్, భూక్యా మాన్ సింగ్, రిటైర్డ్ ప్రిన్సిపల్ బిక్షపతి బంజారా నాయకులు తదితరులు పాల్గొన్నారు.



రాయల్ పోస్ట్
సామాజిక, రాజకీయ తెలుగు దిన పత్రిక
మంగళవారం,ఫిబ్రవరి 17,2026

# కొలువుదీరిన మున్సిపల్ పీఠం







**బుర్ర కొమురయ్య, చైర్మన్ గా ప్రమాణ స్వీకారం.**

**అంబాల శ్రీనివాస్, వైస్ చైర్మన్, నూతన కౌన్సిలర్ల ప్రమాణస్వీకారం.**

**హస్తం ఖాతాలోకి భూపాలపల్లి మున్సిపాలిటీ.**

**రెండుసార్లు బి ఆర్ ఎస్, మూడవసారికి హైడ్రిక్ మిస్.**

భూపాలపల్లి,జనవరి 16 రాష్ట్రవ్యాప్తంగా రెండవ సాధారణ మున్సిపల్ ఎన్నికల ల్లో విజయాన్ని దక్కించుకున్న అధికార ప్రతిపక్ష పార్టీలు, మున్సిపల్ చైర్మన్ మరియు వైస్ చైర్మన్ ల, ఎన్నికల ముహూర్తం సోమవారం నాడు ఖరారు కావడంతో, జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రం లో మున్సిపాలిటీ చైర్మన్ మరియు వైస్ చైర్మన్ ఎన్నికల తో పాటు నూతనంగా ఎన్నికైన కౌన్సిలర్ల ప్రమాణ స్వీకార కార్యక్రమం, పట్టణంలోని మున్సిపల్ సమావేశ మందిరంలో నిర్వహించడం జరిగింది. సోమవారం రోజు డిప్యూటీ జిల్లా ఎన్నికల అధికారి హరికిషన్ ఆధ్వర్యంలో, నూతనంగా ఎన్నికైన కౌన్సిలర్ ల ప్రమాణ స్వీకార కార్యక్రమం, అనంతరం చైర్మన్ మరియు వైస్ చైర్మన్ ల ఎన్నికల, ప్రక్రియను కొనసాగించడంతో భూపాలపల్లి పట్టణ మున్సిపల్ పీఠం కొలువుదీరింది.

**బుర్ర కొమురయ్య చైర్మన్ గా ప్రమాణ స్వీకారం.**

భూపాలపల్లి పట్టణంలోని రెండవ వార్డ్ కౌన్సిలర్ గా గెలుపొందిన బుర్ర కొమరయ్య గౌడ్, మున్సిపల్ చైర్మన్ గా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. చైర్మన్ అభ్యర్థికి, ఇద్దరు సభ్యులు ప్రతిపాదించి బలపరచడంతో, చైర్మన్ గా కొమురయ్య గౌడ్ ను, డిప్యూటీ జిల్లా ఎన్నికల అధికారి ప్రమాణ స్వీకారం చేయించారు. బుర్ర కొమురయ్య గౌడ్ అధికార హస్తం పార్టీలో, గత కొన్ని సంవత్సరాలుగా క్రియశీలక పాత్ర పోషించి, పార్టీ ఆదేశాలకు కట్టుబడి, పార్టీ అభ్యున్నతికి పాటుపడుతూ, అసెంబ్లీ ఎన్నికల్లో కొమురయ్య గౌడ్ కృషీలక పాత్ర పోషించడం, తో అధిష్టానం మున్సిపల్ చైర్మన్ కు అవకాశం ఇచ్చిందని, కొమురయ్య గౌడ్ మున్సిపల్ చైర్మన్గా తమ పదవి బాధ్యతలను సమర్ధవంతంగా, కొనసాగిస్తారని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు పట్టణ ప్రజలు.

**అంబాల శ్రీనివాస్ వైస్ చైర్మన్ గా, నూతన కౌన్సిలర్ ల ప్రమాణస్వీకారం.**

భూపాలపల్లి మున్సిపాలిటీలో 30 వార్డుల అభ్యర్థులు గెలుపొందగా, కాంగ్రెస్ పార్టీ 16 వార్డులు కైవసం చేసుకోవడం తో పాటు, ఒకటి స్వతంత్ర అభ్యర్థి, సిపిఐ ఒకటి, అలాగే బి ఆర్ ఎస్ పార్టీ 10, బిజెపి 2, మొత్తం 30 వార్డుల్లో కౌన్సిలర్లుగా గెలుపొందడం జరిగింది. అధికార కాంగ్రెస్ పార్టీ 16 అభ్యర్థులతో పాటు, స్వతంత్ర అభ్యర్థి మరియు సిపిఐ రెండు స్థానాల మద్దతు కాంగ్రెస్ పార్టీకి మద్దతుతో 18 కౌన్సర్లు కావడంతో, చైర్మన్ తో పాటు, హస్తం పార్టీ అభ్యర్థి వైస్ చైర్మన్ గా అంబాల శ్రీనివాస్, ప్రమాణ స్వీకారం చేయడం జరిగింది. అలాగే నూతనంగా ఎన్నికైన బీఆర్ఎస్ కు సంబంధించిన పదిమంది వార్డు సభ్యులు, బిజెపి రెండు కౌన్సిలర్లు అలాగే స్వతంత్ర మరియు సిపిఐ పార్టీలకు సంబంధించిన కౌన్సిలర్లు ప్రమాణ స్వీకారం చేయడం జరిగింది.

**హస్తం ఖాతాలోకి భూపాలపల్లి మున్సిపాలిటీ.**

మున్సిపల్ ఎన్నికలకు భూపాలపల్లి అధికార ప్రతిపక్ష పార్టీలు సవాలుగా తీసుకొని, పూట పోటీ ప్రచారాలతో గెలిపే లక్ష్యంగా ముందుకు సాగిన రెండు ప్రధాన పార్టీలకు ఓటర్లు మాత్రం హస్తం పార్టీ పై తమ ప్రేమను, చూపెడుతూ 16 కౌన్సిలర్లకు గెలుపును అందించారు, భూపాల్ పల్లి పట్టణంలో రెండవ సాధారణ మున్సిపల్ ఎన్నికల్లో, హోరాహోరీగా కొనసాగిన పోటీ చివరికి పట్టణ ప్రజలు, హస్తం పార్టీ అభ్యర్థికి, మున్సిపల్ చైర్మన్ పీఠాన్ని కంటపెట్టారు, పట్టణ ప్రజలు అధికార పార్టీపై, గుర్రు మంటున్నారని, రెండు సంవత్సరాల్లో అధికార పార్టీ, ప్రజా సంక్షేమం లో విఫలమైందని ప్రతిపక్షాల ప్రచారం, ఒకవైపు తిప్పి తిప్పి కొట్టి హస్తం పార్టీకి, మెజారిటీ అభ్యర్థుల విజయాన్ని అందించడం తో అధికార పార్టీలో ఆనందంతోపాటు, పట్టణ ప్రజల శ్రేయస్సుకై మరింత బాధ్యతలు కంట పెట్టిందని చెప్పవచ్చు.

**రెండుసార్లు బి ఆర్ ఎస్, మూడవసారికి హైడ్రిక్ మిస్.**

భారత రాష్ట్ర సమితి భూపాలపల్లి మున్సిపల్ ఎన్నికల్లో తనదైన శైలిని, పార్టీ ఉనికిని చాటుకుందని చెప్పడంలో సందేహం లేదు, అధికార పార్టీపై, ప్రధాన ప్రతిపక్ష పార్టీ బలమైన పోటీ ఇచ్చిందని చెప్పడంలో సందేహం లేదు, పట్టణ ఓటర్లు సైతం కారు పార్టీ పై ప్రేమను తగ్గించకుండా పదిమంది అభ్యర్థులకు విజయాన్ని అందించారు. తమదైన శైలిలో కారు పార్టీ, అనేక ప్రయత్నాలు విజయం వైపు దూసుకువెళ్లడంలో, అధికార పార్టీతో సమానంగా సాగినప్పటికీ, కాస్త నిరాశ కలిగించింది. భూపాలపల్లి మున్సిపల్ గా ఏర్పడి రెండు పర్యవాలు పూర్తయి మూడవ పర్యావంలో అడుగుపెట్టిన క్రమంలో, రెండుసార్లు కారు గుర్తు అభ్యర్థి చైర్మన్ పీఠాన్ని దక్కించుకోవడం, మూడవసారి హైడ్రిక్ కొరకు, టఫ్ ఫైట్ కొనసాగించిందని చెప్పడంలో సందేహం లేదు. కారు పార్టీ అభిమానులు, "హ్యాట్రిక్ మాది అనుకున్నాం" కానీ "మిస్" అయింది అంటూ, ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# వాహ్ తాజ్ !



ప్రపంచ వింతలలో ఒకటి తాజ్‌మహల్. ఇది యునెస్కో గుర్తింపు పొందిన ప్రపంచ వారసత్వ ప్రదేశాలలో ఒకటి. మొఘల్ చక్రవర్తి షాజహాన్ తన భార్య మరణానంతరం నిర్మించిన ప్రేమ మందిరం. తెల్లని పాలరాతితో తాజ్‌మహల్ గోడలపై మధ్య మధ్యలో మరింత అందంగా చెక్కిన కళాకృతులతో కూడిన 28 రకాల విలువైన రాళ్లను పొదిగినట్లు రికార్డులను బట్టి తెలుస్తుంది. సూర్యోదయం, సూర్యాస్తమయ సమయాల్లో లేత కిరణాల వెలుగుల్లో మరింత ప్రకాశవంతంగా కనిపిస్తుందీ స్మృతి చిహ్నం. మరీ ముఖ్యంగా, వెన్నెల రాత్రుల్లో తాజ్ సౌందర్యాన్ని ఆస్వాదించడం అద్భుతమైన అనుభూతి. పున్నమినాడు, దానికి రెండురోజులు ముందు, రెండురోజులు తర్వాత చంద్రకాంతితో మెరిసిపోయే తాజ్ మహల్ శోభను వీక్షించడానికి పర్యాటకులు పోటీ పడతారు. తాజ్‌ను 'ఓ ప్రేమికుని మధుర స్వప్నం' అని, 'ప్రేమ బంధానికి, ప్రణయత్వానికి స్మారక స్మృతి' అని భావ కవులు అభివర్ణిస్తే, 'దోపిడీకి చిహ్నంగా తరతరాలుగా తడియారని కన్నీటి బొట్టు'గా అభ్యుదయ కవులు వర్ణించారు. అందుకే అంటాడు మహాకవి శ్రీశ్రీ–'తాజ్‌మహల్ నిర్మాణానికి/ రాళ్లెత్తిన కూలీలెవ్వరు?' అని. 20ఏళ్ల పాటు 20వేల మంది కూలీలు, కళాకారులు తమ చెమటను చిందించినట్లు షాజహాన్ జీవిత చరిత్ర 'షాజహాన్ ది రైజ్ అండ్ ఫాల్ ఆఫ్ ది మొఘల్ ఎంపరర్' అనే గ్రంథంలో ప్రస్తావించారు. 'ఇచ్చోటనే భూము లేలు రాజన్యుని/ యధికార ముద్రిక లంతరించే' అంటాడు గుర్రం జాషువా. రాజులు, రాజ్యాలు గతించినా కాలచక్రం గిర్రున తిరిగినా తాజ్‌మహల్ రాజసం మాత్రం చెక్కు చెదరలేదు.ఫిబ్రవరి గాలులు యమునాతీరాన్ని తాకుతూ… తెల్లని మార్బుల్‌పై ఉదయ కిరణాలు నాట్యం చేస్తూ… అమర ప్రేమకు స్మృతి చిహ్నంగా, చరిత్రకు సజీవ సాక్ష్యంగా, భారతీయ సాంస్కృతిక వైభవానికి నిలువెత్తు ప్రతీకగా… ప్రపంచం ముందు మౌనంగా నిలబడిన సుందర కట్టడం తాజ్‌మహల్. ఈ చారిత్రక వైభవాన్ని స్మరించుకుంటూ ఫిబ్రవరి 18 నుంచి 27 వరకూ ప్రతి ఏడాది ఆగ్రాలోని శిల్పగ్రామ్ ప్రాంగణంలో జరిగే 'తాజ్ మహోత్సవం' కేవలం ఉత్సవం కాదు; అది భారతీయ కళా–సాంస్కృతిక వైభవానికి ప్రత్యక్ష సాక్ష్యం. పదిరోజులు పాటు జరిగే ఈ వేడుక భారతదేశమంతటి నుంచి వచ్చే కళాకారులు, హస్తకళల నిపుణులు, సంగీతకారులతో హరివిల్లుగా మారుతుంది. రాజస్థాన్ బ్లౌజ్ ప్రింటింగ్, కాశ్మీర్ పష్మీనా షాల్స్, మధ్యప్రదేశ్ చికాన్ కర్వాల్, గుజరాత్ బ్యాటిక్, ఉత్తరప్రదేశ్ జర్దోజీ ఎంబ్రాయిడరీ, ఆంధ్రప్రదేశ్ కొండపల్లి బొమ్మలు వంటి దేశీయ కళలు కొలువు తీరతాయి. సాంస్కృతిక కార్యక్రమాల్లో కథక్, భరతనాట్యం, ఒడిస్సీ, కూచిపూడి, మణిపురి, హిందుస్తానీ, కర్ణాటక సంగీతం, ఫోక్ పెర్ఫార్మెన్స్‌లు ఆకట్టుకుంటాయి. ప్రతి ఏడాదీ లక్షలాది మంది సందర్శకులు ఈ వేడుకలో పాల్గొంటారు, తాజ్ మహల్ ప్రేమ కథను, నాటి చారిత్రక వైభవాన్ని అనుభవించి పలవరిస్తారు.ఇటీవల కొన్ని మతోన్మాద శక్తులు తాజ్ మహల్‌పై దుష్ప్రచారం చేస్తూ… దేశ సాంస్కతిక వైశిష్ట్యానికి, ఐక్యతకు విఘాతం కలిగించేందుకు యత్నిస్తున్నాయి. ఆగ్రా జిల్లా కలెక్టర్ ప్రస్తావించిన 'తాజ్ ట్రాప్' పేరుతో రిపోర్టు, తాజ్ మహల్‌లో 'అవుట్‌ఫాల్' కనుమరుగైన పరిస్థితులు, దాన్ని 'తేజో మహాలయ' అని పిలవాలని, శివాలయమంటూ…ఎలాంటి చారిత్రక ఆధారాలు లేకుండా కుటిల ప్రచారం చేస్తున్నారు. 'తాజ్ మహల్ మన దేశ ఐక్యతకు ప్రతీక' అని సర్దార్ వల్లభాయ్ పటేల్ అంటే, 'తాజ్‌మహల్ మన దేశ బహుళ సాంస్కృతికతకు చిహ్నం, దాన్ని రాజకీయాలతో కలుపకూడదు' అని మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్ అంటారు. ఇది వాస్తవం. కానీ, మతోన్మాద మూకలు ఈ ఐక్యతను, భారతీయతను విచ్ఛిన్నం చేయడానికి అనేక ప్రయత్నాలు చేస్తున్నాయి. ఈ రకమైన దుష్ప్రచారాలు మన సాంస్కృతిక వారసత్వాన్ని దెబ్బతీస్తాయి. కళకు మతం లేదు, ప్రేమకు సరిహద్దులు లేవు, సంగీతానికి రాజకీయాలు అడ్డు కావు అని 'తాజ్ మహోత్సవం రుజువు చేస్తోంది. 'చరిత్రను మరచిన వారు చరిత్రను సృష్టించలేరు' అంటారు అంబేద్కర్. యమునా తీరం మీద కూచిపూడి నర్తకి అడుగులు వేస్తే, పంజాబ్ భాంగ్రా తాళాలు మోగితే, అస్సాం బిహూ ఊగితే… అది నిజమైన భారతం. 'తాజ్ మహోత్సవం' కేవలం ఒక వేడుక కాదు. భావితరాలకు ఒక సందేశం.

## మున్సిపల్ చైర్మన్ ఎన్నిక:

# ఆదిలాబాద్‌లో బీజేపీకి, భైంసాలో మజ్లిస్ పార్టీకి షాక్

**ఆదిలాబాద్‌లో 49కి గాను 21 వార్డుల్లో గెలిచినప్పటికీ ఛైర్‌పర్సన్‌గా స్వతంత్ర అభ్యర్థి**

**కాంగ్రెస్, బీఆర్ఎస్, స్వతంత్రుల మద్దతుతో బండారి అనూష గెలుపు**

**భైంసాలో స్వతంత్రులకు మద్దతిచ్చిన బీజేపీ**

తెలంగాణలో కార్పొరేషన్ మేయర్, మున్సిపల్ ఛైర్‌పర్సన్‌ల ఎన్నిక కొనసాగుతోంది. అయితే ఆదిలాబాద్‌లో బీజేపీ, భైంసాలో మజ్లిస్ పార్టీలకు షాక్ తగిలింది. ఈ మున్సిపాలిటీల్లో ఆయా పార్టీలు అత్యధిక స్థానాలను కైవసం చేసుకున్నప్పటికీ ఈరోజు జరిగిన ఎన్నికల్లో మున్సిపాలిటీలను దక్కించుకోలేకపోయాయి. ఆదిలాబాద్ మున్సిపాలిటీలో 49 వార్డులకు గాను బీజేపీ 21, కాంగ్రెస్ 11, బీఆర్ఎస్ 6, ఇతరులు 11 స్థానాల్లో గెలిచారు. 25 మంది సభ్యుల మద్దతు ఉంటే మున్సిపాలిటీని దక్కించుకోవచ్చు. స్వతంత్ర అభ్యర్థులతో కలిసి బీజేపీ ఈ స్థానాన్ని దక్కించుకుంటుందని భావించినప్పటికీ, కాంగ్రెస్ రెబల్ అభ్యర్థి బండారి అనూష ఛైర్‌పర్సన్‌గా ఎన్నికయ్యారు. ఎక్స్‌అఫీషియోతో కలిపి 51 ఓట్లు ఉన్నాయి. కాంగ్రెస్, బీఆర్ఎస్, స్వతంత్రుల మద్దతుతో కలిపి ఆమె పదవిని దక్కించుకున్నారు. బండారి అనూషకు 27 ఓట్లు వచ్చాయి. ఎన్నికల్లో ఆమె కాంగ్రెస్ టిక్కెట్ ఆశించారు. టిక్కెట్ రాకపోవడంతో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసి గెలిచారు. ఇప్పుడు పలు పార్టీల మద్దతుతో ఛైర్‌పర్సన్ అయ్యారు. వైస్ ఛైర్మన్‌గా 44వ వార్డు మజ్లిస్ అభ్యర్థి మహమ్మద్ రోహిత్ ఎన్నికయ్యారు. బీజేపీ తరఫున ఛైర్‌పర్సన్ బరిలోకి దిగిన జోగు శైలజకు 23 ఓట్లు వచ్చాయి.భైంసాలో 42 వార్డులకు మజ్లిస్ పార్టీ (12) అత్యధిక స్థానాల్లో గెలిచింది. దీంతో ఈ మున్సిపాలిటీని మజ్లిస్ దక్కించుకుంటుందని భావించారు. కానీ బీజేపీ సహకారంతో స్వతంత్రులు పీఠం ఎక్కారు. మజ్లిస్ పార్టీకి మున్సిపాలిటీ దక్కకుండా బీజేపీ చక్రం తిప్పింది. భైంసా మున్సిపల్ ఛైర్మన్‌గా స్వతంత్ర అభ్యార్థి తూము దత్తాత్రి, వైస్ ఛైర్మన్‌గా బీబీ ఖతీజా సిద్ధిఖీ ఎన్నికయ్యారు. కాగా, స్వతంత్రుల్లో అత్యధికులు బీజేపీ రెబల్ అభ్యర్థులు అని సమాచారం.

## తొర్రూరులో ఉద్రిక్తత...

# ఎర్రబెల్లి దయాకర్ రావు పీఏపై దాడి

**తొర్రూరులో బీఆర్ఎస్‌కు 9, కాంగ్రెస్‌కు 7 స్థానాలు**

**ఎక్స్ అఫీషియోగా నమోదు చేసుకున్న కడియం కావ్య**

**కావ్య వరంగల్‌లో కూడా నమోదు చేసుకున్నారని బీఆర్ఎస్ ఆరోపణ**

**ఇరు పార్టీల కార్యకర్తల మధ్య తోపులాట, ఎర్రబెల్లి పీఏపై దాడి**

మహబూబాబాద్ జిల్లా తొర్రూర్‌లో మున్సిపల్ ఛైర్‌పర్సన్ ఎన్నిక ఉద్రిక్తంగా మారింది. తెలంగాణ వ్యాప్తంగా ఆయా పార్టీలకు స్పష్టమైన మెజారిటీ ఉన్న చోట ఎన్నిక సజావుగా సాగుతోంది. హంగ్ వచ్చిన చోట ఉద్రిక్త పరిస్థితులు కనిపిస్తున్నాయి. తొర్రూర్‌లో 16 స్థానాలకు గాను బీఆర్ఎస్ 9, కాంగ్రెస్ 7 వార్డులను గెలుచుకున్నాయి. ఎక్స్‌అఫీషియో సభ్యుల వివాదం లేకుంటే ఇక్కడ బీఆర్ఎస్ ఛైర్‌పర్సన్‌ను దక్కించుకోవాలి. కానీ స్థానిక కాంగ్రెస్ ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి, ఎంపీ కడియం కావ్యలు ఎక్స్‌అఫీషియోలుగా పేర్లు నమోదు చేసుకున్నారు. దీంతో రెండు పార్టీల బలాలు సమానమయ్యాయి. డ్రా ద్వారా ఎన్నికను నిర్వహించే అవకాశముంది. అయితే కడియం కావ్య ఇదివరకే వరంగల్‌లో ఎక్స్‌అఫీషియోగా నమోదు చేసుకున్నారని, ఇప్పుడు మళ్లీ తొర్రూరులో ఎలా చేసుకుంటారని బీఆర్ఎస్ నేతలు అభ్యంతరం చెబుతున్నారు. ఈ క్రమంలో బీఆర్ఎస్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తల మధ్య వాగ్వాదం జరిగింది. ఇరువర్గాలు పోటాపోటీగా నినాదాలు చేశారు. వారిమధ్య తోపులాట జరిగింది. ఆ సమయంలో అక్కడకు కడియం కావ్య, యశస్వినిరెడ్డి, మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు చేరుకున్నారు. ఈ క్రమంలో ఎర్రబెల్లి పీఏపై కొందరు కాంగ్రెస్ కార్యకర్తలు దాడికి పాల్పడ్డారు. కడియం కావ్య రెండుచోట్ల ఎక్స్ అఫీషియోగా నమోదు

## 78 ఏళ్ల పరుగుల రాణి...

# రామసుబ్బమ్మపై సజ్జనార్ ప్రశంసలు

**నెల్లూరు జిల్లా కావలికి చెందిన 78 ఏళ్ల అథ్లెట్ రామసుబ్బమ్మపై సజ్జనార్ ప్రశంసలు**

**వివిధ పోటీల్లో ఇప్పటికే 12 బంగారు పతకాలు సాధించిన వృద్ధురాలు**

**ఆమె సంకల్పం యువతకు స్ఫూర్తిదాయకమని కొనియాడిన హైదరాబాద్ సీపీ**

**చెడు వ్యసనాలకు బానిసవుతున్న యువతకు చురకలు అంటించిన సజ్జనార్**

78 ఏళ్ల వయసులోనూ పరుగుల పోటీల్లో రాణిస్తూ పతకాలు సాధిస్తున్న ఓ వృద్ధురాలిపై హైదరాబాద్ పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్ ప్రశంసల వర్షం కురిపించారు. పట్టుదలకు వయసు అడ్డంకి కాదని నిరూపిస్తున్న ఆమె, నేటి యువతకు గొప్ప స్ఫూర్తి అని ఆయన కొనియాడారు. 'రాకింగ్ రామసుబ్బమ్మ' అంటూ ఓ పత్రికలో వచ్చిన కథనం క్లిప్పింగ్ ను కూడా సజ్జనార్ సోషల్ మీడియాలో పంచుకున్నారు.నెల్లూరు జిల్లా కావలికి చెందిన 78 ఏళ్ల రామసుబ్బమ్మ, గతంలో పాఠశాలలో మధ్యాహ్న భోజన కార్మికురాలిగా పనిచేశారు. ప్రస్తుతం ఇళ్లలో పనులు చేసుకుంటూనే అథ్లెటిక్స్‌లో రాణిస్తున్నారు. ట్రాక్‌పై చిరుతలా పరుగెడుతూ ఇప్పటివరకు 12 బంగారు పతకాలను గెలుచుకున్నారు. త్వరలో అంతర్జాతీయ వేదికపై దేశం తరఫున పోటీ పడేందుకు సిద్ధమవుతున్నారు. ఈ నేపథ్యంలో రామసుబ్బమ్మ సంకల్ప బలాన్ని ప్రస్తావిస్తూ సజ్జనార్ ఓ సందేశాన్ని విడుదల చేశారు. "వార్ధక్యం శరీరానికే కానీ, సంకల్పానికి కాదు" అని రామసుబ్బమ్మను చూస్తే అనిపిస్తుందని అన్నారు. 78 ఏళ్ల వయసులో ఆమె పతకాల వేటలో ఉంటే, కొందరు యువత చిన్న వయసులోనే బద్ధకానికి బానిసలై, స్మార్ట్‌ఫోన్ల మాయలో పడి భవిష్యత్తును పాడుచేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గంజాయి, మద్యం వంటి వ్యసనాల్లో చిక్కుకొని జీవితాలను నాశనం చేసుకోవద్దని యువతకు హితవు పలికారు. రామసుబ్బమ్మ అడుగుజాడల్లో నడిచి, శ్రమను నమ్ముకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆయన పిలుపునిచ్చారు. "సలాం రామసుబ్బమ్మ గారు, మీ పట్టుదలే అందరికీ స్ఫూర్తిదాయకం" అంటూ ఆయన తన సందేశాన్ని ముగించారు.

రాయల్ పోస్ట్
సామాజిక, రాజకీయ తెలుగు దిన పత్రిక
మంగళవారం,ఫిబ్రవరి 17,2026



## ఆందోళన వద్దు

మెగాస్టార్ చిరంజీవి చేతికి పట్టీతో ఉన్న ఫొటో ఇటీవల సోష ల్ మీడియాలో కనిపించడంతో ఫ్యాన్స్ ఆందోళనపడ్డారు. ఆయనకు ఏమైనా గాయమైయిందా? రాబోయే ప్రాజెక్టులపై ప్రభావం ఉంటుందా? అనే చర్చ మొదలైంది. ఈ రూమర్స్‌పై చిరంజీవి ఎక్స్ వేదికగా స్పందించారు.ఎలాంటి పెద్ద ఆరోగ్య సమస్య లేదని, చిన్నపాటి షోల్డర్ కీహో ల్ సర్జరీ జరిగిందని ఆయన స్పష్టంచేశారు. ముందస్తు జా గ్రత్తగా చేసిన సాధారణ ప్రక్రియ అని, ప్రస్తుతం తాను సాఫీగా కోలుకుంటున్నానని పేర్కొన్నారు. ఈ ఏడాది సం క్రాంతికి 'మన శంకరవరప్రసాద్ గారు' సినిమాతో ప్రే క్షకులను పలుకరించిన చిరంజీవి ప్రస్తు తం 'విశ్వంభర' చిత్రంలో నటిస్తున్నారు. దర్శకుడు బాబీతో మరో సినిమా చేసేందుకు సిద్ధం అవుతున్నారు.

## శివకార్తికేయన్.. సెయాన్

శివకార్తికేయన్ హీరోగా శివకుమార్ మురుగేశన్ దర్శకత్వంలో కమల్ హాసన్, ఆర్ మహేంద్రన్ ఓ కొత్త చిత్రం రూపొందుతోంది. రూరల్ కమర్షియల్ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కుతున్న ఈ నూతన చిత్రానికి 'సెయాన్' అనే టైటిల్‌ను ఖరారు చేశారు మేకర్స్. ఈ విషయాన్ని అధికారికంగా వెల్లడిస్తూ టీమ్ ఫస్ట్‌లుక్‌ను విడుదల చేసింది. ఈ పోస్టర్‌లో శివకార్తికేయన్ ఆధ్యాత్మిక లుక్‌లో ఆకట్టుకుంటున్నారు. ఇదే సంవత్సరం ప్రేక్షకుల ముందుకు రానున్న ఈ సినిమాకు సంతోష్ నారాయణన్ సంగీత సారథ్యం వహిస్తున్నారు.





## ఐటమ్ సాంగ్‌తో శ్రేష్టి ఎంట్రీ

ప్రముఖ డ్యాన్సర్, కొరియోగ్రాఫర్ శ్రేష్టి వర్మ ఓ ఐటెం సాంగ్‌తో వెండితెర ప్రేక్షకులను పలకరించనున్నారు. జై జ్ఞానప్రభ తోట దర్శకత్వంలో మూవింగ్ డ్రీమ్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ పతాకంపై మేరుం భాస్కర్ నిర్మిస్తున్న పొలిటికల్ ఎంటర్‌టైనర్ 'ధర్మస్థల నియోజకవర్గం'. సుమన్, సాయికుమార్, నటరాజ్, వరుణ్ సందేశ్, వితికా షేరు ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. ఇందులో 'న్యాయం చేయరా దేవుడా..' అంటూ సాగే ప్రత్యేక గీతంలో శ్రేష్టి వర్మ అలరించనున్నారు.ఈ పాటను మేకర్స్ ఈ వారంలోనే విడుదల చేయనున్నారు. ఈ సందర్భంగా చిత్ర దర్శకుడు జై జ్ఞానప్రభ మాట్లాడుతూ.. "ధర్మస్థల నియోజకవర్గం' చిత్రాన్ని ఒక డిఫరెంట్ పొలిటికల్ ఎమోషనల్ ఎంటర్‌టైనర్‌గా రూపొందిస్తున్నాం. ప్రముఖ డ్యాన్సర్ శ్రేష్టి వర్మ ఈ సినిమాకు కొరియోగ్రాఫర్‌గా పనిచేస్తున్నారు.. ఓ ఐటెం సాంగ్‌తో ఆమె సిల్వర్ స్క్రీన్‌కు ఎంట్రీ ఇస్తున్నారు" అని తెలిపారు. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనుల్లో ఉన్న ఈ చిత్రానికి డీవోపీ: వెంకట హనుమ; ఎడిటింగ్: సాయిబాబు తలారి; ఆర్ట్: భార్గవాచారి నౌండ్ల.

## ముద్దూముచ్చట్ల మధ్య కావేరి పరిచయం




రవితేజ హీరోగా నటిస్తున్న 77వ సినిమా 'ఇరుముడి'. శివ నిర్వాణ దర్శకత్వంలో మైత్రి మూవీ మేకర్స్ పతాకంపై నవీన్ యెర్నేని, వై రవిశంకర్ నిర్మిస్తున్న ఈ సినిమాలో ప్రియా భవానీ శంకర్ కథానాయిక. బేబీ నక్షత్ర రవితేజ కుమార్తెగా నటిస్తుండగా, సాయికుమార్, అజయ్ ఘోష్, రమేశ్ ఇందిరా, స్వసిక కీలక పాత్రల్లో కనిపించనున్నారు. ప్రస్తుతం ఈ మూవీ షూటింగ్ శరవేగంగా జరుగుతోంది.ఈ సినిమా నుంచి తాజాగా మహా శివరాత్రి సందర్భంగా హీరోయిన్ ప్రియా భవానీ శంకర్ ఫస్ట్‌లుక్‌ను విడుదల చేశారు. ప్రియా భవానీ శంకర్‌ను 'కావేరి'గా పరిచయం చేస్తూ ఈ పోస్టర్‌ను పంచుకున్నారు మేకర్స్. రవితేజ ఇందులో ప్రియా చెంపపై ప్రేమగా ముద్దుపెడుతుండగా, ఆమె చిరునవ్వుతో ఆకట్టుకుంటున్నారు. గ్రామీణ నేపథ్యంలో సాగే ఈ ప్రేమకథలో నాయకానాయికల మధ్య ఉండే ఆప్యాయతను ఈ పోస్టర్ ఆవిష్కరించింది. ఈ చిత్రానికి సంగీతం: జీవీ ప్రకాశ్‌కుమార్; డీవోపీ: విష్ణుశర్మ; ప్రొడక్షన్ డిజైన్: సాహి సురేశ్; ఎడిటింగ్: ప్రవీణ్ పూడి.



## ఆ హీరోయిన్ల బాటలోనే నడుస్తా!

సుహాస్, శివానీ నాగారం జంటగా నటిస్తున్న తాజాచిత్రం 'హే బలవంత్'. ఇందులో సీనియర్ నటుడు నరేశ్, యాంకర్ స్రవంతి ముఖ్యపాత్రల్ని పోషించారు. గోపీ అచ్చర దర్శకత్వంలో బీ నరేంద్రరెడ్డి నిర్మిస్తున్నారు. బన్నీవాస్, వంశీ నందిపాటి ద్వయం ఈ సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకు వస్తున్నారు. ఇప్పటివరకు ఈ సినిమా 'హే భగవాన్' అనే పేరుతో ఉంది. సెన్సార్ ఆంక్షల నేపథ్యంలో మేకర్స్ టైటిల్‌ను 'హే బలవంత్'గా మార్చారు. ఫిబ్రవరి 20న రిలీజ్ కానున్న ఈ సినిమా విశేషాలను కథానాయకి శివాని పాత్రికేయులతో పంచుకున్నారు. నేను సుహాస్‌తో చేస్తున్న రెండో సినిమా ఇది. ఇందులో నా పాత్ర అమాయకంగా ఉంటూ, చాలా నవ్విస్తుంది. నరేశ్, వెన్నెల కిషోర్ పాత్రలు కూడా బాగా నవ్విస్తాయి. ఇంటర్వెల్ బ్యాంగ్ ఓ సర్‌ప్రైజ్ ఉంటుంది. చివరలో తండ్రీకొడుకుల మధ్య భావోద్వేగాలు కూడా ఆకట్టుకుంటాయి. నాకు వచ్చిన కథల్లో నచ్చినవే ఎంపిక చేసుకుంటున్నా. ఈ సినిమా కూడా అంతే.. కథ, నా పాత్ర బాగా నచ్చడంతో ఓకే చేశా. కథ నచ్చితేనే కాంబినేషన్‌తో సంబంధం లేకుండా సినిమా ఒప్పుకుంటా. విన్నప్పుడు నేను కథతో కనెక్ట్ అవుతున్నానా..? నా పాత్రకు ఉన్న ప్రాధాన్యం ఏమిటి..? అనేది చూసుకుంటా. 'లిటిల్ హార్ట్స్'లో నేను చివరిలో ఎంపికయ్యా. వాస్తవానికి నేను నటి కావాలని అనుకోలేదు. కానీ ఇప్పుడు గుర్తింపు వచ్చింది. లక్కీగా మంచి సినిమాలు పడ్డాయి. నాకు 100 సినిమాలు చేయాలని లేదు. చేసినవి ఐదు సినిమాలే అయినా మంచి కథలతోనే చేస్తా.కూచిపూడి నృత్యం, సంగీతం నేర్చుకున్నా. సింగర్ టర్నింగ్ యాక్టర్ని. 'లిటిల్ హార్ట్స్'లో చిన్న హమ్మింగ్ ఉంటుంది. 'ఆరంభం' సినిమాలో ఓ పాట పాడా. అవకాశాలు వస్తే పాటలు కూడా పాడతా. సినిమాల్లోకి వెళ్తా అన్నప్పుడు మా ఇంట్లో ప్రోత్సహించారు.



## అందమే అప్పగించాలా..

మలయాళ హీరో ఆంటోనీ వర్గీస్ ప్రధాన పాత్రలో నటిస్తున్న చిత్రం 'కాటాలన్'. కొత్త దర్శకుడు పాల్ జార్జ్ యాక్షన్ థ్రిల్లర్‌గా తెరకెక్కిస్తున్న ఈ చిత్రానికి షరీఫ్ ముహమ్మద్ నిర్మాత. దుషార విజయన్, కబీర్ దుహాన్ సింగ్, రాజ్ తరందాసు, పార్థ్ తివారీ, జగదీష్, సిద్ధిక్, వ్లాగర్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. ప్రసిద్ధ ఏనుగు పాంగ్ ఈ చిత్రంలో భాగమైయింది.తాజాగా ఈ సినిమా నుంచి ఫస్ట్ సింగిల్ విడుదలైంది. 'పుష్ప', 'జైలర్' వంటి చిత్రాలతో ఇప్పటికే మలయాళీ ప్రేక్షకులకు సుపరిచితుడైన తెలుగు స్టార్ సునీల్ ఈ తాజా గీతంలో డ్యాన్స్‌తో అదరగొట్టారు. 'మజాకో మల్లికా' అనే ఈ ఐటం సాంగ్ మలయా ళం, తమిళం, తెలుగు, కన్నడ, హిందీ భాషల్లో విడుదలైంది.'కలబడు కసే ఉన్నా.. అడవి పులై వస్తావా.. రణముకి రాజాలాగా దూసుకొచ్చేయ్‌వా.. రగిలే రావణలాగా రెచ్చగొట్టేస్తుం టావా.. జోరుగ ఎర్రటి కళ్లే ఎగరేసెయ్‌వా.. కదిలే కాలయముడివా.. నడిచే క్రూరమృగమువా.. భయముతో నాలుగు దిక్కులు అదిరిపడే వీరుడివా.. మైకంలోన ముంచా లా.. అందమే అప్పగించాలా.. వస్తే రాజసభ మందిరమే మెరిసెనిలా..'

Owner, Editor & Published by: Mahammed khaja fasihuddin published at h no Amjad doula bagh Kala pathar Hyderabad and printed at daira eletric press Raheem complex c hazar hyderabad, Telangana, Rni no aptel/2011/40249, editor Mohammed Khaja fasuddin, email:royalpost @gmail.com, Mobile no: 9014568060